తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

ఆదివారం 08 మార్చి 2026

పేజీలు : 12

Follow :


# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- హెచ్.పి.వి టీకా పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి, కలెక్టర్



మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 07 (జనం సాక్షి)

మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మహబూబ్ నగర్ ఎం.పి.డి.కె అరుణ. అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎం.పి డి.కె.అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.పి డి. కె.అరుణ మాట్లాడుతూ మహిళలు చాలా సందర్భాల్లో కుటుంబం, ఉద్యోగ బాధ్యతల కారణంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, వృత్తి జీవితాన్ని సమతుల్యంగా నిర్వహించగలరని తెలిపారు. అందువల్ల మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలను ప్రమాదకరమైన గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షించేందుకు 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గలతీ బాలికలకు ఉచిత హెచ్‌పీవి టీకాను కేంద్ర ప్రభుత్వం మిగతా11లో

# పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 7 (జనం సాక్షి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్లు రెవిన్యూ సిబ్బందితో కలిసి కార్యాలయ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజులో భాగంగా కలెక్టరేట్ లో నిర్వహించిన పరిశు భ్రత ఫైళ్ళ క్రియారెన్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, వేగంగా పూర్తి చేయాలని హితవు పలికారు. మార్చి 6 మిగతా6లో

# విద్యాశాఖ పనితీరు సమీక్షలో వనపర్తికి ద్వితీయ స్థానం

**వనపర్తి విద్యా రంగానికి రాష్ట్రంలో గుర్తింపు**

**పీఎం పోషణ్ పథకం అమలులో 95 మార్కులతో రాష్ట్రంలో ప్రథమ స్థానం**

**సీఎం సమక్షంలో జిల్లా కలెక్టర్ కు అభినందనలు**

వనపర్తి బ్యూరో మార్చి 7 జనం సాక్షి

జిల్లా అభివృద్ధికి దూరదృష్టి, పరిపాలనలో కట్టుదిట్టమైన అమలు ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో వనపర్తి జిల్లా మరోసారి నిరూపించింది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నాయకత్వంలో విద్యా రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలు, పర్యవేక్షణ ఫలితంగా వనపర్తి జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు విద్యాశాఖ పనితీరు సూచికల్లో జిల్లాకు వచ్చిన ఈ విజయాలు, కలెక్టర్ ఆదర్శ్ సురభి సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచాయి.వనపర్తి జిల్లా విద్యా రంగంలో మరోసారి తన సత్తా చాటుకుంది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నాయకత్వంలో



విద్యా కార్యక్రమాల అమలులో వనపర్తి జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాలు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ విజయాలకు గుర్తింపుగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జరిగిన కలెక్టర్ల సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. మిగతా3లో

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మెదక్, మార్చి 7 (జనం సాక్షి): కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగం గా అదనపు కలెక్టర్ నగేష్ , ఎలక్షన్ సూ పర్డెంట్ గఫర్ , ఎలక్షన్ సిబ్బందితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు.


# హైకోర్టు ఆర్డర్స్ మున్సిపల్ కమిషనర్ బేఖాతర్

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి : రెవ. ఇ. ప్రసాద్ డిమాండ్



మక్తల్, మార్చి 07 (జనంసాక్షి)

మక్తల్ పట్టణంలోని క్రైస్తవ మిషనరీ ఆస్తుల రక్షణ విషయంలో మున్సిపల్ కమిషనర్ అనుసరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారింది. బడుగు, బలహీన వర్గాలకు చెందిన క్రైస్తవ మిషనరీ ఆస్తుల విషయంలో హైకోర్టు



HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD

PRESENT

2019లోనే స్టే ఆర్డర్ జారీ చేసినప్పటికీ, కమిషనర్ ఆ ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని ఎంబి ప్రాపర్టీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కస్టోడియన్, ప్రాపర్టీ చైర్మన్ రెవ. ఇ. ప్రసాద్ తీవ్రంగా విమర్శించారు. మిగతా6లో



## మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవం

నాగర్ కర్నూల్, మార్చి 7 (జనంసాక్షి):
ఎంపీ ఆర్ మరియు కూచుకుల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, శానిటేషన్ మహిళా సిబ్బందికి చీరలను అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు అమూల్యమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గ్రామ సర్పంచ్ గోదా శ్రీశైలం



మిడ్జిల్. మార్చి 7 (జనం సాక్షి)
అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న పథకాలను పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ గోద శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామ పంచాయతీలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్ రాణి. ఏఎన్ఎం నీలమ్మ. ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి ఉపసర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాలను అంగన్వాడి విద్యార్థుల తోపాటు గర్భిణులు, కిశోర బాలికలు, బాలింతలు, తూచా తప్పకుండా అంగన్వాడి కేంద్రానికి చేరుకొని అంగన్వాడి ద్వారా అందించే పోస్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తిన్నప్పుడే. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్ధన్. అంగన్వాడి ఆయా లావణ్య.భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు మల్లేష్. నరేష్. మల్లేష్. ఆశ వర్కర్ యాదమ్మ. గ్రామస్తులు. తల్లులు పాల్గొన్నారు.

## ఊర్కొండ ఎంపీడీవోగా సత్యపాల్ రెడ్డి

ఊర్కొండ మార్చి 07, (జనం సాక్షి)
నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో )గా సత్యపాల్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించగా, ఇక్కడ పనిచేసిన కృష్ణయ్య వెల్దండ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసేన కృష్ణయ్య మండల అభివృద్ధికి చేసిన కృషిని పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు.



# మహిళలు చైతన్యవంతులు కావాలి : తాసిల్దార్ జ్యోతి

అయిజ జనంసాక్షి :
మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి, చైతన్యవంతులు కావాలని తాసిల్దార్ జ్యోతి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్నరు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా మహిళలు రాజకీయంగా తమ సత్తాని చాటాలని అన్నారు. మునిసిపల్ ఎన్నికల సందర్భంగా విజయం సాధించిన మహిళామణులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మహిళ, ఎమ్మెల్యేలు ఎంపీలుగా, రాణించి దేశానికి సేవ చేయాలని అభిలాషించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే ఆర్థిక స్వాతంత్రం, రాజకీయ స్వేచ్ఛ, ఉన్నప్పుడే అనుకున్నది సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అయిజ మండలంలో అత్యుత్తమ అధికారిగా తాసిల్దార్ జ్యోతి అందరితో మన్ననలు అందుకుంటున్నారు.



## అంతరిక్షం వరకు మహిళలదే అగ్రస్థానం

టియంయఫ్ రాష్ట్ర కార్యదర్శి శోభరాణి



మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 07 (జనం సాక్షి)
స్త్రీ లేనిదే సమాజం లేదు.. మహిళా సాధికారత సాధించినప్పుడే దేశానికి అసలైన బలం చేకూరుతుంది" అని తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర కార్యదర్శి మాలె శోభరాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని రంగాల్లోనూ మహిళలే ఆదర్శం నేడు మహిళలు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, అంతరిక్షం నుంచి భూమండలం వరకు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని ఆమె కొనియాడారు. సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. వివక్షను వీడి.. నైపుణ్యాలతో ముందుకు నేటికీ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను దూరం చేయాలంటే మహిళలు అన్ని రకాల నైపుణ్యాలను పెంపొందించు కోవాలని శోభ రాణి పిలుపునిచ్చారు. మహిళ వ్యక్తిగతంగా, సామాజికంగా, ఆరోగ్యపరంగా దృఢంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో విజయం సాధించగలరని ఆమె పేర్కొన్నారు.

విద్యే రక్షణ కవచం

బాలికలపై, మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకోవాలంటే నాణ్యమైన విద్యాభ్యాసం ఒక్కటే మార్గమని ఆమె స్పష్టం చేశారు. మంచి స్థాయిలో ఉన్నప్పుడు మరియు ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడు ఎలాంటి దుష్టశక్తులనైనా ఎదిరించే ధైర్యం వస్తుందని తెలిపారు.

రాజకీయాల్లోనూ సమాన వాటా కావాలి

పురుషులతో సమానంగా పని, హక్కులు, వేతనం అనే నినాదం నుంచి వచ్చిన ఈ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. ముఖ్యంగా రాజకీయ రంగంలో మహిళలకు అవకాశాలు పెరగాలని, ప్రభుత్వం ఆ దిశగా తగిన కృషి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పురుషులు కూడా మహిళలకు ఆటంకాలు కల్పించకుండా సహకరించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని మాలె శోభరాణి ఈ సందర్భంగా వివరించారు.

## గెస్ట్ ఆఫ్ఆనర్ గా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, మార్చి 7 (జనంసాక్షి):
హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరిధిలో ఉన్న ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్‌లో శనివారం నాడు ఘనంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ గ్రాడ్యుయేషన్ సెరిమనీ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమంలో డెంటల్ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో వైద్య సేవలను సమాజానికి అంకితం చేస్తూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని విద్యార్థులకు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య విద్య అనేది



ఎంతో గొప్ప బాధ్యతతో కూడిన వృత్తి అని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో విద్యను ఉపయోగించుకో వాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ఆర్మీ ఆఫీసర్స్, అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ అతిథులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెండింగ్ కూలి డబ్బులు వెంటనే చెల్లించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 7(జనంసాక్షి): ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో బోయాపూర్ మామ్మాయిపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం మూడు నెలలుగా పనులు చేస్తున్న కూలి డబ్బులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేవని మెడికల్ కిట్టు, టెంటు లేవని అన్నారు. ప్రభుత్వం 307 రూపాయల కూలి నిర్ణయించడం దుర్మార్గమని అన్నారు 600 రూపాయల కనీస కూలి ఇవ్వాలని 365 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమంతు భాస్కర్ రాములు కూలీలు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని జయించిన పట్టుదల

**రెక్కలు లేకపోయినా.. శ్రమనే నమ్ముకున్న పట్టుదల**

**ఉపాధ్యాయుడవ్వాలని శంకర్ నాయక్ కల**

**సిమ్ కార్డుల విక్రయంతో జీవనం**

**ఆదుకోవాలని ప్రభుత్వం, దాతలకు విన్నపం**


జడ్చర్ల, మార్చి 7 (జనంసాక్షి): విధి వంచించినా ఆత్మవిశ్వాసం కోల్పోలేదు.. శారీరక వైకల్యం అడ్డుపడినా పట్టుదల వీడలేదు. పుట్టుకతోనే రెండు కాళ్లు, చేతులు లేకపోయినా, సమాజంలో ఎవరికీ తలవంచకుండా స్వశక్తితో జీవనం సాగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు వడిత్యవత్ శంకర్ నాయక్. నాగర్ కర్నూల్ జిల్లా మరికల్ గ్రామానికి చెందిన ఈ 26 ఏళ్ల యువకుడు నేటి తరానికి స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నాడు.

**లక్ష్యం వైపు అడుగులు:** శంకర్ నాయక్ పుట్టుకతోనే కాళ్లు,, చేతులు లేకుండా జన్మించినప్పటికీ, చదువుపై మక్కువతో ఎన్నో కష్టాలను అధిగమించాడు. తన కాళ్లు,, చేతులే తన విజ్ఞానం అని నమ్మి టిటిసి పూర్తి చేశాడు. 2024లో నిర్వహించిన డీఎస్సీ రాసి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించి ఉన్నత స్థానంలో నిలవాలని భావించాడు. కానీ దురదృష్టవశాత్తు ఉద్యోగం రాలేదు. అయినా నిరాశ చెందకుండా తన కుటుంబాన్ని పోషించుకునేందుకు స్వయం ఉపాధిని ఎంచుకున్నాడు.



**కుటుంబానికి అండగా:**

తనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఖాళీగా ఉంటే కుటుంబ పోషణ భారమవుతుందని భావించిన శంకర్ నాయక్ సెల్ ఫోన్ సిమ్ కార్డులు విక్రయిస్తూ సంపాదిస్తున్నాడు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట సంతలో శంకర్ నాయక్ తన 4 చక్రాల వాహనం పైనే సిమ్ కార్డులు విక్రయిస్తూ కనిపించాడు. సిమ్ కార్డు యాక్టివేషన్ ప్రక్రియలో అతను చేతులు లేని కారణంగా తన నాలుకను, పెదవులను ఉపయోగిస్తున్నాడు. మున్సిపాలిటీ పరిధిలోని చౌరస్తాలతో పాటు వివిధ గ్రామాల్లో తిరుగుతూ సిమ్ కార్డులు విక్రయిస్తు ఆదర్శంగా నిలుస్తున్నాడు.





**ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు:**

వైకల్యం నా శరీరానికే తప్ప నా ఆత్మవిశ్వాసానికి కాదు అని చాటిచెబుతున్న శంకర్ నాయక్, తన విద్యార్హతకు తగిన ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని లేదా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. సమాజంలో ఆత్మగౌరవంతో బతకాలని పోరాడుతున్న ఈ యువకుడికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..



## పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి బ్యూరో మార్చి 7 జనం సాక్షి

వనపర్తి పట్టణం, అర్ జి గార్డెన్స్‌లో జరిగిన జేఏసి మాజీ చైర్మన్ మండ్ల వేణు గోపాల్ నాయుడు, కుమారుడి వివాహనికి హాజరై నూతన వధూవరులను మాజీమంత్రి సింగిరెడ్డీ నిరంజన్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి పట్టణం నాగవరం కి చెందిన మేస్త్రి వెంకటయ్య, కుమార్తె ప్రతాన కార్యక్రమానికి హాజరై నూతన వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి పట్టణం ఎన్ టి ఆర్ కాలనీకి చెందిన, ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్తె ప్రతాన కార్యక్రమానికి హాజరై నూతన వధువును అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వనపర్తి పట్టణం ఎన్ టి ఆర్ కాలనీకి చెందిన గుంపు గాలెన్న కుమారుడు వెంకటేష్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, విజయ్,ఉంగ్లశీ తిరుమల్, నీల స్వామి, ఎర్ర శ్రీను, మంద రాము,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం కావాలి

డీఈవో ఏ. రమేష్ కుమార్




నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మార్చి 7(జనంసాక్షి): విద్యార్థులు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా తీసుకుని పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి పాఠశాలల గదులు, ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. చెత్తను తొలగించి పాఠశాలలోని ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాలల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత అలవాట్లు నేర్పితే భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా పారిశుధ్య సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని చెప్పారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో వేయాలని విద్యార్థులకు సూచించారు.గాంధీజీ చెప్పిన పరిశుభ్రత సూత్రాలను ప్రతి విద్యార్థి జీవితంలో పాటించాలని ఆయన తెలిపారు. ఎవరైనా రోడ్డుపై లేదా పాఠశాల ప్రాంగణంలో చెత్త వేస్తే దానిని తీసి సరైన ప్రదేశంలో వేయడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని చెప్పారు.అలాగే మున్సిపల్, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాలకు పాఠశాలలలో సేకరించిన చెత్తను తరలించేలా ప్రతి ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోవాలని డీఈఓ సూచించారు. పాఠశాలలలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన పెంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాశాఖ పనితీరు సమీక్షలో వనపర్తికి ద్వితీయ స్థానం



కేంద్ర ప్రభుత్వ పీఎం పోషన్ స్కీం (మధ్యాహ్న భోజన పథకం) అమలులో వనపర్తి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించింది. ఈ పథకంలో మొత్తం 18 కాంపోనెంట్లకు 100 మార్కులు కేటాయించగా, వనపర్తి జిల్లా 95 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది.

<u>ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్</u>

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఎల్పీజీ గ్యాస్ సౌకర్యం కల్పించడంలో వనపర్తి జిల్లా పూర్తి స్థాయిలో విజయాన్ని సాధించింది. ఈ విభాగంలో పదికి పది మార్కులు సాధించడం విశేషం. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవతో ప్రతి పాఠశాలలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఏర్పాటు చేయించడం వల్ల మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగుపడింది. దీనివల్ల విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన భోజనం అందించడంలో పెద్ద ఎత్తున సహాయపడుతోంది.

<u>విద్యాశాఖ పనితీరు సూచికల్లో</u>

<u>వనపర్తి జిల్లాకు ద్వితీయ స్థానం ద్వితీయ స్థానం</u>

విద్యాశాఖ పనితీరు సూచికల్లో కూడా వనపర్తి జిల్లా మంచి ప్రతిభ కనబరిచింది. జిల్లాల వారీగా జనవరి నెలకు సంబంధించిన సమీక్షలో వనపర్తి జిల్లా ద్వితీయ స్థానం సాధించింది. అపార్ జనరేషన్, ఆధార్ వెరిఫికేషన్, డీఈఓ విజిట్స్, విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్, ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వంటి ఐదు అంశాలలో 50 మార్కులకు గాను 34.4 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మార్గదర్శకత్వంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, పథకాల సమర్థ అమలు, విద్యార్థుల హాజరు పెంపు వంటి చర్యలతో వనపర్తి జిల్లా విద్యా రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది.



## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మహిళా దినోత్సవం

మహిళా వైద్యులను, మహిళ నర్సింగ్ సిబ్బందికి శాలువాలతో ఘన సన్మానం

నాగర్ కర్నూల్, మార్చి 7 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శనివారం నాడు మహిళా దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని ఆసుపత్రి సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ ఆర్.రవిశంకర్ నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వంసూచించిన100 రోజుల ప్రణాళికలో భాగంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారతతోనే దేశ అభివృద్ధికి తోడ్పాటు అవుతుందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ప్రవేశించి ఉన్నత స్థితికి తోడ్పాటు అవుతున్నారని అన్నారు. సామాజిక రంగం అభివృద్ధి చెందుటకు మహిళా సాధికారకత సాధించడం అవసరం అన్నారు. జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ శ్రీవాణి ఆసుపత్రిలోని మహిళా నర్సింగ్ అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, హెడ్ నర్స్ పద్మ, రాధా, సునీత, శ్వేత, ముత్యం నర్సింగ్ అధికారులు జానకి దేవి, మరియమ్మ, సరస్వతి, పుష్పలత, ఆనంద్.కెశవ్. ,మల్లేష్, బీమ్ లాల్, అరుణ్, కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



మహబూబ్ నగర్ దేవరకద్ర మార్చి 07 (జనం సాక్షి ): కాంగ్రెస్ పార్టీలో చేరిన కొన్నూర్ పెద్ద తండా ఇండిపెండెంట్ గ్రామ సర్పంచ్ పాత్లవత్ లక్ష్మీ నారాయణ నాయక్, ఉపసర్పంచ్ కిషన్ నాయక్, వార్డ్ మెంబెర్స్. మదనపురం మండలం కొన్నూరు పెద్ద తాండ గ్రామానికి చెందిన ఇటీవల ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన సర్పంచ్ పాత్లవత్ లక్ష్మీ నారాయణ నాయక్, ఉపసర్పంచ్ కిషన్ నాయక్, వార్డ్ మెంబెర్స్ శంకర్ నాయక్, గోవిందమ్మ మన్యం, బుచ్చమ్మ రమేష్ నాయక్, ముఖ్య నాయకులు శీను నాయక్, విజయ్ నాయక్, శీను నాయక్, యాది నాయక్, పలువురు యువకులు, మహిళలు, పలువురు తండా వాసులు..నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జియంఆర్ అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జియంఆర్ పెద్ద ఎత్తున నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నచ్చి, అభివృద్ధిలో భాగ్యస్వాములు అవ్వాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఊర్కొండ మార్చి 07 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య మాట్లాడుతూ ప్రపంచంలో గురువు స్థానం చాలా గొప్పదని వారి సేవ సమాజానికి ఎంతో విలువైనదని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ సామల బాల్ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కాదు సేవ అని కొనియాడారు. కార్యక్రమంలో దాదాపు 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించారు. ఉన్నతమైన అధికారుల పాత్రలు కూడా పోషించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ , వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఖాకీతో సేవ... క్రీడలతో కీర్తి

### మహిళా దినోత్సవం సందర్భంగా కానిస్టేబుల్ రాధిక స్ఫూర్తిదాయక గాథ

**మహబూబ్నగర్ :** అడ్డాకల్ జిల్లా పోలీస్ విభాగంలో అడ్డాకల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జి.రాధిక (పిసి 2405) క్రీడా రంగంలో తన ప్రతిభతో జిల్లాకు, పోలీసు శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహిళా పోలీసుగా నిలిచారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె సాధించిన విజయాలు, సేవలు మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. రాధిక 27-08-2010 న మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు విభాగంలో ఉమెన్ కానిస్టేబుల్‌గా సేవలను ప్రారంభించారు. అప్పటి నుండి పోలీసు విధుల్లో నిబద్ధతతో పనిచేస్తూనే క్రీడల పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరుస్తూ అనేక పతకాలు సాధించారు. హ్యాండ్‌బాల్ క్రీడలో రాధిక గారు పలుమార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించారు. ఇటీవల సైబరాబాద్ నందు జరిగిన నాలుగవ తెలంగాణ పోలీస్ గేమ్స్, స్పోర్ట్స్ మేట్ నందు ఆర్మ్ రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ విభాగాలలో బంగారు పతకంకాలు సాధించడం జరిగినది. 2019 జనవరి 6 నుండి 11 వరకు మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జరిగిన సీనియర్ ఉమెన్స్ హ్యాండ్‌బాల్ నేషనల్ పోటీలలో పాల్గొన్నారు.. డిసెంబర్ 22 నుండి 27 వరకు ఢిల్లీలో జరిగిన సీనియర్ ఉమెన్స్ హ్యాండ్‌బాల్ నేషనల్ పోటీలలో పాల్గొన్నారు. 2023 మార్చి 15 నుండి 19 వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సీనియర్ ఉమెన్స్ హ్యాండ్‌బాల్ నేషనల్ పోటీలలో ప్రతిభ కనబరిచారు. 2024 మార్చి 7 నుండి 12 వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సీనియర్ ఉమెన్స్ హ్యాండ్‌బాల్ నేషనల్ పోటీలలో కూడా పాల్గొని క్రీడా ప్రతిభను చాటారు. అంతేకాకుండా పోలీస్ విభాగం నిర్వహించిన క్రీడా పోటీలలో కూడా రాధిక గారు విశేష ప్రతిభ కనబరిచారు. 2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు కరీంనగర్‌లో జరిగిన మూడవ తెలంగాణ స్టేట్ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో ఆర్మ్ రెజ్లింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు. . ఇక 2025--26 సంవత్సరానికి సంబంధించిన 74వ ఆల్ ఇండియా రెజ్లింగ్ క్లస్టర్ పోటీలలో (హర్యానా రాష్ట్రం కర్నాల్ జిల్లా మధుబన్‌లో సెప్టెంబర్ 20 నుండి 24 వరకు జరిగిన పోటీలలో) పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించి తన క్రీడా ప్రతిభను జాతీయ స్థాయిలో నిరూపించారు. పోలీసు విధులు నిర్వహిస్తూ క్రీడలలో కూడా వివిధ రకాల విభాగాలలో



అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా రాధిక ఇతర మహిళా పోలీసులకు, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. కష్టపడి సాధిస్తే మహిళలు ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని ఆమె తన ప్రతిభతో నిరూపిస్తున్నారు.

జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ, కానిస్టేబుల్ రాధిక వంటి మహిళా పోలీసులు పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు. విధుల్లో సమర్థంగా పనిచేస్తూనే క్రీడలలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాధిక సాధించిన విజయాలు జిల్లాలోని మహిళలకు ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

# అంతక్రియలకు బిఆర్ఎస్ ఆర్థికసాయం

అందజేసిన,గాధిర్యాల్ సర్పంచ్.టీ మాణిక్యమ్మ



మహమ్మదాబాద్ మార్చి 7 జనంసాక్షి : మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.మహ్మదాబాద్ మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన ఎరుకలి ఎల్లయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న, గాధిర్యాల్ గ్రామ సర్పంచ్ టీ మాణిక్యమ్మ, ఉప సర్పంచ్ హన్మంత్ గౌడ్,మాజీ సర్పంచ్,పి వెంకటరామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బి రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం తమ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు,ఎల్లయ్య అంత్యక్రియలకు 17500,/రు ఆర్థికసాయం అందజేశారు.ఎల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని గాధిర్యాల్ గ్రామ సర్పంచ్ టి మాణిక్యమ్మ అన్నారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హస్నాబాద్ వెంకటరామిరెడ్డి, సందోల చిన్న హమ్మయ్య,పుట్టి శంకరయ్య,శీలం హన్మయ్య,గాజుల శ్రీను,ఎరుకలి వెంకటయ్య,కే వెంకటయ్య,లక్ష్మయ్య,జి అనంతయ్య,కృష్ణయ్య,హన్మంత్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాలల మౌలిక వసతులకు రూ.50 లక్షల నిధులు మంజూరు

### - కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి



ఊర్కొండ మార్చి 07, (జనం సాక్షి) మండలంలో పలు పాఠశాలల మౌలిక వసతుల రూపకల్పన పనుల కొరకు ప్రభుత్వము నుండి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో 50 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్టు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ నిఖిల్ రెడ్డి తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు దేవాలయంతో సమానం అని వాటిని అభివృద్ధి చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యను అందించడమే లక్ష్యం అని జకినాల పల్లి, రాంరెడ్డి పల్లి, బొమ్మరాసి పల్లి , మాధారం, ఇప్పపహాడ్ గ్రామాలకు ఒక్కో పాఠశాలకు మౌలిక వసతుల రూపకల్పనకు 10 లక్షల చొప్పున మొత్తం .50 లక్షల నిధులు మంజూరు చేశారని,గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నందుకు మండల ప్రజలు, పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రక్తదానం మహాదానం

**రెడ్‌క్రాస్ చైర్మన్ ఆకుతోట సాయిబాబు**

ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం విజయవంతం

వేసవి రక్త కొరతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల రక్తదానం



నాగర్ కర్నూల్, మార్చి 7 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్ వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో రక్త నిల్వలు తగ్గిపోతున్న నేపథ్యంలో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. కళాశాల విద్యార్థులతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని తమ వంతు సేవ అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్ మరియు అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఎం. అంజయ్య మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆకుతోట సాయిబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. వేసవికాలంలో రక్త కొరత ఎక్కువగా ఉండటంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే.. ప్రజా పాలన





పెబ్బేరు మార్చి 7 (జనం సాక్షి)

ప్రజా సంక్షేమమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని వనపర్తి జాయింట్ కలెక్టర్, కీమ్యా నాయక్ అన్నారు. శనివారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 2 వార్డులో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, జాయింట్ కలెక్టర్ కెన్యా నాయక్ ప్రజా పాలన ప్రగతి ప్రక్షాళన 99 రోజుల కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించి, ప్రారంభించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి రెండో వార్డులోని అంగన్వాడీ భవనం దగ్గరికి ర్యాలీగా చేరుకున్నారు. పల్లెలు పట్టణాలలో 99 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు అమలు పల్లెలు పట్టణాలలో లబ్ధి చేకూర్చాలని అన్నారు.

పరిశుభ్రత మన బాధ్యత..

మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పరిశుభ్రత మన బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజులలో 10 అంశాలపై అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు. ఈనెల 15వ తేదీ వరకు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ చెత్తాచెదారాలను ఎక్కడపడితే అక్కడ పడేయరాదని, రోజువారి చెత్త మున్సిపల్ వాహనాల్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందనీవారు అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల కార్యచరణ ప్రారంభించాలని జిల్లాలో కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు పురపాలక కేంద్రంలో ప్రారంభమైన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై అభివృద్ధినీ కొనసాగించాలన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య మహిళా కార్మికులకు శాలువా తో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖజా అరీఫుద్దీన్, తాసిల్దార్ మురళి గౌడ్ మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని, మున్సిపల్, మార్కెట్ వైస్ చైర్మన్ లు సుమిత్ర ఎల్లారెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ జములమ్మ శివ సాయి మున్సిపల్ మేనేజర్ గణేష్, గంధం రంజిత్, జగదీశ్వర్ రెడ్డి ఎల్లారెడ్డి సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**పౌరులందరి భాగస్వామ్యంతో**
**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక**

గద్వాల నడిగడ్డ, మార్చి 7 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన , ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు పౌరులందరి భాగస్వామ్యంతో విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు గద్వాల పురపాలక కమిషనర్ జానకి రామ్ సాగర్ అన్నారు.



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు గద్వాల పట్టణ పురపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం మున్సి పాలిటీలోని వివిధ వార్డులలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ జానకి రామ్ సాగర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్, పలువురు జవాన్లు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక**





చిలప్ చేడ్,07మర్చి జనంసాక్షి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతిప్రాణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గౌరవ జడ్పీ సీఈఓ ఎల్లయ్య చిలప్ చేడ్ మండలంలో పర్యటించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం అలాగే చిట్కూల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను సందర్శించి పాఠశాలలోని పరిశుద్య పనులు తాగునీరు షౌచాలయాలు పాఠశాలలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పదవ తరగతి పరీక్షల పై స్కూల్ స్టాఫ్‌తో రివ్యూ మీటింగ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు, ఎంపీడీవో ప్రశాంత్, ఇన్చార్జి ఎంపీఓ తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల

కల్వకుర్తి రూరల్, మార్చి 7 (జనంసాక్షి):

ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం స్థానిక మోడల్ డిగ్రీ కళాశా లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. కులమతాలకు అతీతంగా అందరికీ ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తోందని, విద్యార్థులు సెల్





ఫోన్ల వ్యామోహంలో పడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్లు మబ్బు రామరాజు, ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,సర్పంచ్ లు రమేష్ నాయక్, రవి గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఇంజమురి కరణ్, బాల్ జంగయ్య,పడకంటి వెంకటేష్,దున్న సురేష్, శ్రీశైలం, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

8న హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభం



గద్వాల నడిగడ్డ,మార్చి 7 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లాలో ఈనెల 8వ తేదీ నుంచి హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నుంచి 14 సంవత్సరాల బాలికలకు ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు అలంపూర్ క్రాస్ రోడ్ లోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో, అలంపూర్ సిహెచ్ సి లో ప్రారంభిస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 7,103 మంది 14 ఏళ్ల బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

**యన్‌టిఆర్ డిగ్రీ కాలేజ్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకుని ఆదర్శంగా నిలవాలి**

డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి





మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 07 (జనం సాక్షి)

మహబూబ్‌నగర్ పట్టణంలోని యన్ టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యాచరణ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక సూచనలు చేశారు. భాగంగా కాలేజీ యాజమాన్యం, అధ్యాపక బృందం డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. నాయకులు రమేష్ , కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపక ౄందం,యన్ సిసి క్యాడెట్లు, పాల్గొన్నారు.

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికపై అవగాహన సదస్సు

ఎంపీడీఓ ఈసం కృష్ణయ్య

వెల్దండ మార్చి 07 (జనంసాక్షి) :

వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు





ఎంపీడీవో ఈసం కృష్ణయ్య అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, అధికారులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీఓ లక్ష్మణ్, ఏపీఓ ఈశ్వర్ జి, పర్యవేక్షకులు మోహన్ లాల్, ఈసీ దేవేందర్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



**ఏప్రిల్ 13 నుండి అరైవ్- అలైవ్**

పోలీసు విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు

పరేడ్‌ను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్

మెదక్, మార్చి 7( జనం సాక్షి):

మెదక్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వారాంతపు పరేడ్‌లో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్ మహేందర్ గారు పాల్గొని, పోలీసు సిబ్బంది అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి పోలీసు సిబ్బందికి క్రమశిక్షణ మరియు శారీరక దృఢత్వంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పరేడ్ నిర్వహించడం వల్ల క్రమశిక్షణ, సమయపాలనతో పాటు సిబ్బంది మధ్య సమన్వయం (కోఆర్డినేషన్) పెరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం గురించి పోలీసు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు "సురక్షితంగా చేరుకోండి ( అరైవ్- అలైవ్ )" కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, రంగా నాథ్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ శైలందర్, ఎసై మల్లికార్జున్, ఆర్ఎసై లు సుభాష్, మహిపాల్, భవాని కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

రేవల్లి, మార్చి 08 (జనంసాక్షి)

గోపాలపేట మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో ఆర్. దామోదర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ఎంఈవో గా పి. సుజాత, హెచ్ ఎం గా సి. కిషోర్, ఉపాధ్యాయులుగా దీక్షిత, శ్రీవర్షిణి, అక్షిత, సామ్రాట్, భవిష్, అఖిల్, కౌశిక్, ఎశ్వంత్ పీఈటీ లు గా డేనియల్, అటెండర్ గా పి. ధనుష్ వారి పాత్రను చాలా చక్కగా పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర ఉపాధ్యాయులు సుమలత, శోభ పాల్గొన్నారు.



# వైద్య విద్య విద్యార్థికి ఆర్థిక సాయం

## రెడ్ క్రాస్ సేవలు అమోఘం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో,అర్బన్ మార్చి 07 (జనం సాక్షి ): మహబూబ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలను ఎమ్మెల్యేయెన్నం శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సమాజంలో సేవా కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి సంస్థ యొక్క ధర్మమని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. రవి కుమారుడు ఎం. లోకేష్ ప్రతిభతో ముంబాయి లోని ఈఎస్ఐసి మెడికల్ కాలేజీ లో వైద్య విద్యకు సీటు సాధించారు. సాధారణ కుటుంబానికి చెందిన ఈ విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు కొనసాగించడంలో సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే, సహాయ హస్తం చాపేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మహబూబ్ నగర్ శాఖ ముందుకు వచ్చింది. వైద్య విద్య మధ్యలో ఆగిపోకూడదనే లక్ష్యంతో విద్యార్థికి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయన తండ్రి ఎం. రవికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సహాయం ప్రశంసనీయమని అన్నారు. వైద్య విద్య పూర్తిచేసి సమాజానికి సేవ చేయాలని విద్యార్థిని ప్రోత్సహించారు. అలాగే సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అవసరమైన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, డాక్టర్ సామ్యెల్, సంస్థ సభ్యులు, స్థానిక నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ సేవాభావం ప్రతిఫలించిన సంఘటనగా నిలిచింది.





## పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ చేపట్టాలి

నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయా లలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెక్షన్ సూపర్ ఇండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌లో పెట్టిన రైతు రమేష్ నాయక్ పొలం పాస్ బుక్ మిస్సింగ్

**- దొరికితే సమాచారం ఇవ్వండి బాధితుడు రమేష్ నాయక్**

కల్వకుర్తిరూరల్,మార్చ్07,(జనం సాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం లోని వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీకి చెందిన ఇస్లావత్ రమేష్ నాయక్ చెందిన పొలం పాసుబుక్కు మిస్సయిందని రైతు రమేష్ నాయక్ ఆవేదన చెందారు. వివరాలకి వెళితే వెంకటాపూర్ తండా గ్రామ పంచాయతీకి రైతు బిడ్డ ఇస్లావత్ రమేష్ నాయక్ చెందిన పొలం పాసుబుక్, 030600 30298,,ఖాతా నెంబర్ 392 గల పొలం పాస్ బుక్ తన బైక్‌లో పెట్టుకుని కల్వకుర్తి ఎమ్మార్వో ఆఫీస్ కు పని నిమిత్తం వెళ్లడం జరిగింది అని,ఎమ్మార్వో ఆఫీస్ ముందల బైక్ పార్కు చేసి ఆఫీస్ లోపలికి వెళ్లి పని ముగించుకొని వచ్చి చూడక బైక్లో పొలం పాస్బుక్ కనిపించలేదని రైతుఇస్లావత్ రమేష్ నాయక్ మీడియాకు తెలిపారు.ఎవరికైనా దొరికితే వెంటనే ఈఫోన్ నంబర్ కు 9110740596 సమాచారం అందించాలని బాధితుడు కోరారు.






## గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత


వీపనగండ్ల మార్చి 8 (జనం సాక్షి ) వీపనగండ్ల మండల పరిధిలోని గోపల్ దీన్నే గ్రామపంచాయతీ గ్రామంలో ఎస్. సి సబ్ ప్లాన్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయల సి సి రోడ్లు మంజూరు కావడం జరిగింది.ఈ పనులను గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత భూమి పూజ చేసే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మా ధ్యేయమని, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ పార్టీలకతీతంగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం నారాయణ గ్రామ ఉపసర్పంచ్ వెంకటస్వామి, కార్యదర్శి కరుణాకర్, వార్డు మెంబర్స్ కురుమయ్య, చంద్రయ్య, లలితమ్మ,భాగ్యమ్మ, పద్మమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఎల్ల స్వామి, గ్రామ రైతులు రాజ వర్ధన్ రెడ్డి, బాల్ సామ్ రెడ్డి, భాస్కర్, పరమేష్, మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






## హైకోర్టు ఆర్డర్స్ మున్సిపల్ కమిషనర్ బేఖాతర్

శనివారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్నా కమిషనర్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తూ అక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను గౌరవించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగిన అధికారి, తన విధుల్లో నిర్లక్ష్యం వహించడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ హైకోర్టు స్టే ఆర్డర్‌ను గౌరవించి, సదరు ఆస్తులలో వెలిసిన అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కమిషనర్ తన వైఖరి మార్చుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ కోరతామని హెచ్చరించారు. అదేవిధంగా మున్సిపల్ డైరెక్టర్, కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మానవ హక్కుల కమిషన్ దృష్టికి ఈ అక్రమాలను తీసుకువెళ్తామని ఆయన స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా రెవ. ఇ. ప్రసాద్ అన్నారు.




## కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎంలు

**అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి**

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి7(జనం సాక్షి):జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. అందులో భాగంగానే శనివారం గోదాంలోని ఈవీఎంలను చెక్ చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గోదాం వద్ద ఉన్న సిబ్బంది హాజరు తీరు పై ఆయన ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డిఓ రామచంద్రనాయక్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు జయసుధ, రాణి దేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పెబ్బేరు తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి బాధ్యతల స్వీకరణ

పెబ్బేరు మార్చి 7 (జనం సాక్షి) పెబ్బేరు మండల నూతన తహసీల్దార్ గా సత్యనారాయణ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఇక్కడ పని చేసిన తహసీల్దార్ మురళి గౌడ్ బదిలీపై సర్వే సెటిల్మెంట్ విభాగం హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే తన వంతు కృషి చేస్తానన్నారు. బదిలీపై వెళ్తున్న మురళి గౌడ్ బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ రెడ్డిలు ఒకరినొకరు శాలలతో సత్కరించుకొని మిఠాయి తినిపించారు. సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు



## తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మి

శ్రీరంగాపూర్ మార్చి 7 జనం సాక్షి : శ్రీరంగాపురం మండలం తాసిల్దారుగా వరలక్ష్మి వీపనగండ్ల నుండి బదిలీపై శ్రీరంగాపూర్ మండల తాసిల్దార్ వరలక్ష్మి బాధ్యత స్వీకరించగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న తహసిల్దార్ రాజు, మదనాపూర్ తాసిల్దారుగా బదిలీపై వెళ్లడం జరిగినది .నూతన తాసిల్దార్ వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ మండలంలోఅభివృద్ధి తోపాటు రెవెన్యూ పరంగా ఎలాంటి ఫిర్యాదులు ఉన్న వివిధ సమస్యలను నా దృష్టికి తీసుకువస్తే నా వంతు బాధ్యతగా నిర్వర్తిస్తానని మండల ప్రజలు నాకు సహకరించాలని కోరారు.

## అర్టిజన్ కార్మికుల మహాధర్నా

నారాయణపేట మార్చి7(జనం సాక్షి): రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచెస్తున్నా దాదాపు 20 వెలమంది అర్టిజన్ కార్మికులకు ఎ.పి.ఎస్.ఇ.బి.రుల్స అమలు చెయాలి, పిస్ రెట్ కార్మికులు అయిన ఎస్ పి ఎమ్.స్పాట్ బిల్లర్ మొదలైన వర్కర్స్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని టి వి ఎ ఈ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు ఈ నెల 10వ తెది నా విద్యుత్ సి ఎమ్ డి ఆఫిస్ మింట్ కాంపౌండ్ హైదరాబాద్ దగ్గర జరిగె మహాధర్నా కు ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా లోని అన్ని డివిజన్ల అర్టిజన్ కార్మికులు.పిస్ రెట్ కార్మికులు. అధిక సంఖ్యాలో మహాధర్నా కు ఉప్పెనలా కదిలి రావాలని, సంతకాలు సెకరణ పూర్తిగా నిర్వహించారు..టి వి ఎ ఈ జెఎసి ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా కన్వినర్ దిల్ దార్ .సురెష్ .భాస్కర్ రెడ్డి తెలుపారు.ఇట్టి సమావెశానికి నారాయణ పేట డివిజన్ నాయకులు నర్సిములు.జుల్ వెంకటెష్ లక్ష్మికాంత.జెపాల్ .బి.శ్రీధర్.రమెష్. వెంకట్రాములు రాములు .మహెశ్వర్ రెడ్డి తదితర నాయ కులు పాల్గొన్నారు. భూ సేకరణను మరింతగా వేగవంతం చేయండి

## నిమ్జ్ రాకతో అంచనాలకు మించి అభివృద్ధి

నిమ్జ్ ఆధీనంలోని భూముల్లో హద్దుల ఏర్పాట్లు

భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటాం

జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, విశాలాక్షి

న్యాల్ కల్, మార్చ్ 07, (జనం సాక్షి) : జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ్ ) ప్రాజెక్టు ఏర్పాటుతో ప్రాంతం అంచనాలకు మించి అభివృద్ధి జరగనుందని, అర్హత కలిగిన స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిమ్జ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసిందని, ప్రాజెక్టు ఏర్పాటుకు భూ నిర్వాసితులు అన్ని విధాల సహకరించాలని, అందుకు భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటామని, స్థానిక అధికార యంత్రాంగం భూ సేకరణను మరింతగా వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లు మాధురి (రెవెన్యూ), విశాలాక్షి (నిమ్జ్ ) లు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు కోసం ఈ పాటికే ప్రాజెక్టు ఆధీనంలో ఉన్న పలు భూముల్లో సర్వే చేపట్టి హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. శనివారం న్యాల్ కల్ మండలంలోని రుక్మాపూర్ తండాలో భూ నిర్వాసితులతో చర్చించారు. ముంగి తండాలో 17, రుక్మాపూర్ తండాలో 10 చొప్పున హద్దురాళ్ళను ఏర్పాటు చేశారు. జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధి లోని రెవెన్యూ, నిమ్జ్ అధికారుల బృందం భూ నిర్వాసితులతో సామరస్యంగా చర్చించి భూ సేకరణ, సర్వే, హద్దురాళ్ల ఏర్పాటు పనులను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్లు ఆదేశించారు. ఏ ఒక్క భూ నిర్వాసితుడు నష్టపోకుండా అన్ని విధాల ఆదుకుంటామని పేర్కొన్నారు. జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, స్థానిక తహసిల్దార్ ప్రభువులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ రెడ్డి, తదితరుల పర్యవేక్షణలో సర్వే చేపట్టి హద్దురాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు పర్యవేక్షణలో భారీ పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.

**భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకోవాలి**

– రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ సురేష్, భూ నిర్వాసితుల డిమాండ్

శతాబ్దాల కాలంగా జీవనం సాగిస్తున్న కుటుంబాలు భూ సేకరణతో రోడ్డున పడే ఆస్కారం అధికంగా ఉందని, బలవంతంగా రైతుల నుండి భూములను లాక్కో వడం ఎంత మాత్రం సరికాదని, భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకోవాలని రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ సురేష్, పలువురు భూనిర్వాసితులు అధికారుల ముందు మొరపెట్టుకున్నారు. భూ నిర్వాసితులకు సరైన న్యాయం దక్కకపోతే కోర్టుకు వెళ్లి న్యాయం కోసం పోరాటం సాగిస్తామని స్పష్టం చేశారు.



# పదవ తరగతి పరీక్ష కేంద్రం పరిశీలన

### మండల తహసిల్దార్ సహదేవ్

చిలప్ చేడ్ 07మార్చ్ జనంసాక్షి :- మండల కేంద్రంలో మార్చి 14 ననుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్ల గురించి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది.మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 134 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు.పరీక్షా కేంద్రంలో సౌకర్యాలైన విద్యుత్, తాగునీటి వసతి,షౌచాలయాలు గుర్చి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించడం జరిగింది. మండల విద్యాధికారి తహసిల్దార్ సహదేవ్ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది .వారు విద్యార్థులకు తగు సూచనలు చేసినారు మొదటి రోజు పరీక్షకు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని స్మార్ట్ వాచ్ లు గాని తీసుకొని పరీక్ష కేంద్రానికి రావద్దు అని తెలియజేశారు.ఈ పరీక్షా సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు సమయానికి పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని అదేవిధంగా విద్యార్థులు ఉదయం పరీక్ష కేంద్రానికి వచ్చే ముందు తేలికపాటి అల్పాహారం తీసుకొని రావాలని తెలియజేయడం జరిగింది.విద్యార్థులు రాత్రి తొందరగా పడుకొని ఉదయం తొందరగా లేసి పరీక్షకు సంసిద్ధులు కావాలని విద్యార్థులు కచ్చితంగా పరీక్షకు వచ్చే ముందు హాల్ టికెట్స్ తప్పనిసరిగా తీసుకొని పరీక్ష కేంద్రానికి రావాలని హాల్ టికెట్స్ లేనిచో విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారని చెప్పడం జరిగింది విద్యార్థులకు 24 పేజీల బుక్లెట్ ఇవ్వడం జరుగుతుంది. ప్రశ్నాపత్రంలో ప్రతి పేజీకి క్యూఆర్ కోడ్ కూడా ఇవ్వడం జరుగుతుంది . విద్యార్థులు పరీక్షలను ఒక పండగ వాతావరణంలో రాయాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, చిలప్ చేడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన మూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఎస్సీ కమ్యూటి హాల్‌కు నిధులు మంజూరు చేయండి

కౌడిపల్లి మార్చి 07,(జనంసాక్షి)

మెదక్ ఎంపీ రఘునందన్ రావుని భాగ్యనగర్ హైదరాబాద్ నివాసంలో కలిసిన వెల్మకన్న గ్రామస్తులు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం రూ.10లక్షల నిధులు మంజూరు చేయడం కోసం, సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధుల మంజూరు కోసం కలవడం జరిగింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వెల్మకన్న గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనకే నిర్మించేందుకు, సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఎంపీ కోటా నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, వెల్మకన్న మాజీ సర్పంచ్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఖాజిపేట రాజేందర్, మండల బిజెపి అధ్యక్షుడు ఖాజిపేట రాకేష్, బురుగడ్డ సర్పంచ్ షేకులు యాదవ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జాజాల వినోద్, సభ్యులు తుడుం సామెల్, ఉపాధ్యక్షుడు తుడుం మహేష్, కొన్యాల నాగరాజు, గొల్ల కుమార్, పెద్దోళ్ళ చంద్రం, లు తదితరులు పాల్గొన్నారు.



# మాకు న్యాయం చేయండి

### సర్పంచ్ భర్త వెంకటయ్య నుండి మాకు విముక్తి కలిగించండి : ఒగ్గుల శ్రీశైలం

ఖిల్లా ఘనపురం, 7 మార్చ్, (జనం సాక్షి ): ఖిల్లా ఘనపురం ఇల్లును వెంటనే కాళీ చేయండి లేదంటే మీ అంతు చూస్తాను అంటూ సర్పంచ్ గిరమ్మ భర్త వెంకటయ్య చేసిన వాక్యాలు ఓ వీడియో రూపం లో సామజిక మధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న సంఘటన మండల పరిధిలో ని సెల్మెలాపురం చోటు చేసుకుంది,వివరాలకు వెళితే సెల్మెలాపూర్ గ్రామంలో గత యాడది అక్టోబర్ లో స్థానిక ప్రస్తుత సర్పంచ్ మరిది గుళ్ల శ్రీశైలం తన ఇల్లు నిర్మాణ దశలో ఉన్న ఇంటిని స్థానిక గుళ్ల శ్రీశైలం తడ్రి భద్రయ్య కు 13 లక్షలకు రూపాయలకు విక్రయించడానికి స్థానిక పెద్ద మనుషుల సమక్షంలో ఇరుగురు ఒప్పందం చేసుకోవడం జరిగింది, తేదీ 15-10-2025 నా సాక్షుల సమక్షంలో వంద రూపాయల బండ్ పేపర్ పై 10 లక్ష లు అడ్వాన్స్ గా ఒగ్గుల శ్రీశైలం డబ్బు లు ముట్టచెప్పి ఒప్పంద పత్రాన్ని వ్రాసుకున్నారు కాగా గత కొన్ని రోజుల నుండి స్థానక గ్రామ సర్పంచ్ గిరమ్మ భర్త వెంకటయ్య మీ డబ్బు లు మీకు ఇస్తాను ఇంటిని కాళీ చెయ్యాలని నాపై ఒత్తిడి తీస్తున్నారని ఒగ్గుల శ్రీశైలం శనివారం తన నివాసం లో తెలిపారు, ఈ సందర్భంగా ఒగ్గుల శ్రీశైలం మాట్లాడుతూ ఎంతో కష్టపడి కొన్న ఇల్లును ఇప్పటి ఇప్పుడు ఇంట్లో నుండి వెళ్లిపోవాలని దౌర్జన్యంగా ఇంటి తలుపు తీసి వేయడం ఎంతవరకు న్యాయం అని బాధితులు స్థానిక సర్పంచ్ ను ప్రశ్నిస్తున్నారు కొన్న ఇల్లును ఎవ్వరికి ఇవ్వమని తెలిపారు మాకు ముగ్గురు పిల్లలు ఒక పిల్లవానికి మతి స్థిమితం లేదని మా పిల్లల మొహాలు చూసి అయన మా పై దయ తలచి మా జోలికి ఎవ్వరు రావొద్దని అన్నారు, ఈ విషయం పై స్థానిక మండల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని స్థానిక గ్రామ పెద్దలు నాయకులు పోలీస్ వారు మాకు తాగు న్యాయం చెయ్యాలని ఒగ్గుల శ్రీశైలం ఆవేదన వ్యక్తం చేశారు.





# యువతే దేశ భవిష్యత్తు



- అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 7 ( జనం సాక్షి ): దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతలోనే ఉందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్--2026 కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. 1975లో అమలైన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టమని, ఆ కాలం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు అనేక పాఠాలు నేర్పిందన్నారు. యువత దేశ చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వాక్చాతుర్యం, చర్చా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సమాజ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించే అవకాశాన్ని ఇలాంటి కార్యక్రమాలు కల్పిస్తాయని అన్నారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి యువత చైతన్యంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అలాగే యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చు

**శ్రీ సత్యసాయి సేవా సమితి మెదక్ జిల్లా**

**అధ్యక్షులు శిరీగే ప్రభాకర్**





మెదక్, మార్చి 7 (జనం సాక్షి): హవేలీ ఘనపూర్ ఘనపూర్ మండల పరిధిలో పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలు కూచన్ పల్లి లో పదవ తరగతి విద్యార్థులకు భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వామి వారి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని శనివారం పాఠశాల చదువుతున్న 103 మంది 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేశారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు శిరీగే ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు అందరూ కూడా ఒక ప్రణాళిక బద్ధంతో చదివి పరీక్షా హాల్లో ఎలాంటి బయో ఆందోళనకు మరియు ఒత్తిడికి గురికాకుండా మరియు కఠితమైన విషయాలపై దృష్టి సాధించి.. ఉపాధ్యాయులు చెప్పిన విషయాలన్నిటిని మరొకసారి ఉదయం వేళ బాగా ప్రాక్టీస్ చేస్తూ పరీక్షల్లో సులభమైన ప్రశ్నలు ముందుగా రాసి అక్షర దోషాలు లేకుండా పరీక్షల్లో రాసి అందరు కూడా మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన అన్నారు . ఈ నెల రోజులపాటు విద్యార్థులందరూ కూడా మొబైల్ ఫోన్ లకు , టీవీలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ మాట్లాడుతూ.. మరి ముఖ్యంగా ఆరోగ్య సమస్యలను కూడా రాకుండా సరి అయిన పోషకాహారం తీసుకుంటూ విద్యార్థులందరూ పరీక్ష హాల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు. కలెక్టర్ ఆదేశానుసారం పరీక్షకు హాజరయ్యే 103 విద్యార్థులందరూ కూడా మంచి ఫలితాలు సాధించి 100% రిజల్ట్ వచ్చే విధంగా ఈ నెల రోజులు కష్టపడాలని ఆయన విద్యార్థుల ఉద్దేశించి అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ఫలితాల్లో మన పాఠశాల జిల్లాలోనే అగ్రస్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ సత్యసాయి సేవా సమితి సభ్యులు నగేష్ మరియు మోటివేషన్ ఊరటి నరసింహులు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ పంతంగి శ్రీనివాస్ , ఎల్ మల్లారెడ్డి , కొండల్ రెడ్డిఎల్లం , రాజు , వినోద్, సంతోషి కుమారి, శ్రీనివాస్, శశి కుమార్, కృష్ణవేణి, చక్రపాణి, శశి కుమార్ రెడ్డి,రాజేందర్ రెడ్డి , ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శలతో విద్యార్థుల ప్రతిభకు పదును

**జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన**

సదాశివపేట మార్చి 7(జనం సాక్షి) విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడంలో వైజ్ఞానిక ప్రదర్శనాలు ఎంతగానో ఉపకరిస్తాయని.. తద్వారా వారి ప్రతిభకు మరింత మెరుగుపరిచేందుకు దోహదపడతాయని మండల విద్యాధికారి ఎన్. శంకర్ అన్నారు.శనివారం పట్టణంలోని జీనియస్ స్కూల్ ఎక్సలెన్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన లెర్నోవేషన్ 2026 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శంకర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక సమస్య పరిష్కార ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయి అన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న పరిజ్ఞానానికి ప్రాక్టికల్ నైపుణ్యాలు జోడించడం ద్వారా నవ ఆవిష్కరణలు వస్తాయన్నారు. బాల వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని.. చిన్ననాటి నుంచే సామాజిక సమస్యలపై ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన పాఠశాల యజమాని అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా వినూతన ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ప్రధానంగా వాతావరణం కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం వంటివి రోజురోజుకి పెరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు తమ మెదడుకు పని పెట్టి నూతన ఆవిష్కరణలు రూపొందించాలన్నారు. విద్యార్థులు మొబైల్ వాడకాన్ని తగ్గించాలని, సైబర్ నేరాల పట్ల



కుటుంబ సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్దా నాగనాథ్ , వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




# అక్రమంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



నర్వ మార్చి 7 (జనంసాక్షి):- అక్రమ రేషన్ బియ్యం నిల్వలపై నర్వ పోలీసుల దాడి ఒకరిపై కేసు నమోదు. నర్వ మండల పరిధిలోని యంకి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని నర్వ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నట్లు నర్వ సబ్ ఇన్‌స్పెక్టర్ పబ్బతి రమేష్ తెలిపారు.సమాచారం మేరకు నర్వ ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది యంకి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు,ఈ తనిఖీలలో గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీనివాసులు తండ్రి మసన్న అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 19 బస్తాల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం సుమారు 5.80 క్వింటాళ్లు ఉండగా దాని విలువ సుమారు రూ 14,500 ఉంటుందని అధికారులు తెలిపారు.విచారణలో నిందితుడు చుట్టుపక్కల గ్రామాల ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి అక్రమంగా నిల్వ ఉంచినట్లు తేలిందని తెలిపారు.పంచాయతీదారుల సమక్షంలో పంచనామా నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నర్వ మండల ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఎ.నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ పబ్బతి రమేష్ తెలిపారు.ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, తరలించడం లేదా విక్రయించడం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల



సంగారెడ్డి టౌన్ 07 (జనం సాక్షి) : కంది మండలం మామిడిపల్లి పాఠశాల లో స్వయం పాలన దినోత్సవాన్ని శనివారం పురస్కరించుకొని మామిడిపల్లి ప్రాథమిక పాఠశాలలో విదద్యార్థులె ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలలొ విద్యార్థుల కు పాఠాలు భోదించారు. ఈ కార్యక్రమం ప్రాధహనోపాధ్యాయులు. నర్సిములు, రవి, తుకారాం, మానస, అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం... మహిళలకు సన్మానం




తూప్రాన్ మార్చి 7 ( జనం సాక్షి): మహిళా దినోత్సవం సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం లో బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మమతా కాశిరెడ్డి కమిషనర్ గణేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సపాయి మహిళాకార్మికులకు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం నిర్వహించారు. మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి మహిళా కౌన్సిల్లర్లకు, పారిశుధ్య మహిళా కార్మికులకు, మున్సిపల్ మహిళా ఉద్యోగులను షాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బొంది రజిని రవీందర్ గౌడ్ వైస్ చైర్ పర్సన్ కొక్కొండ సమతా కాశి రెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి లు పాల్గొన్నారు. కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మహిళలు గెలిచిన రోజే... ఈ సమాజం గెలిచినట్టు

## - టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి మార్చి 07 (జనం సాక్షి)
మహిళలు గెలిచిన రోజే... ఈ సమాజం గెలిచినట్టు అని టి జి ఐ ఐ సి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని టీజీఐఐసి కార్యాలయం లో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నాంపల్లి లోని టీజీఐఐసి కేంద్ర కార్యాలయం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా ఉద్యోగులతో కలిసి సరదాగా గడిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటల్లో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు. మహిళలను కేవలం ఒక్కరోజు మాత్రమే గౌరవించడం కాదు, ప్రతిరోజూ వారి పట్ల కృతజ్ఞతతో ఉండాలి ని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరవనితల స్ఫూర్తితో నేటి తరం మహిళలు ముందుకు సాగాలని సమాజం గెలిచినట్లని పేర్కొన్నారు.





# మంత్రిని కలిసిన మునిపల్లి కాంగ్రెస్ నాయకులు

మునిపల్లి, మార్చ్ 07( జనం సాక్షి )
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను శనివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మునిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాజగోని నరేందర్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సహాయ సహకారాలతో రూ. 70 లక్షలతో మునిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు వీరి యాదవ్ ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నాటకాన్ని ప్రదర్శించాలి

పాత్రధారులను అభినందించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు



రాయికోడు, మార్చి 7, (జనం సాక్షి) భక్తి భావంతోనే శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి నాటకాన్ని ప్రదర్శించాలని ఇందూర్ అక్కమహాదేవి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ చిన్న మల్లికార్జున స్వామీజీ నాటక మండలి పాత్రధారులకు భక్తులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని రాయికోడ్ చౌరస్తా (చిమ్నపూర్) లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, స్థానిక సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ , పలువురు నాయకులు, నాటక మండలి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ జమదగ్ని మహర్షి, ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర బయలు నాటకం భక్తిశ్రద్ధలతోనే కొనసాగించాలని, ప్రేక్షకులందరూ కూడా భక్తి భావంతోనే తిలకించాలని ఆయన కోరారు. మానవులందరూ భగవన్నామస్మరణ చేసుకొని భగవంతుని ఆశీర్వాదాలు పొందాలన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య మాట్లాడుతూ మారుమూలమైన రాయికోడు చౌరస్తాలో ఇంత పెద్ద ఘనంగా గత మూడు సంవత్సరాల నుండి బీరప్పల స్వామి నాటకం మరియు ఎల్లమ్మ తల్లి నాటకం ప్రదర్శించడం చాలా అభినందనీయం అన్నారు. నాటకం పాత్రధారులు అందరికీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పది రోజులపాటు జరిగే ఐదు రాత్రుల నాటకాలలో విద్యుత్ పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా బందోబస్తు పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ అధికారులు పోలీసు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు గ్రామ పురవీధుల గుండా మహిళలు ఎల్లమ్మ తల్లి నాటకం స్టేజి వరకు అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు నాటక మండల సభ్యులు అతిథులందరికీ ఘనంగా సన్మానించారు.

చిన్న పూర్ గ్రామానికి చెందిన దాత శిరూర్ మల్లన్న తన సొంత డబ్బులతో భక్తులకు అన్నప్రసాదాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, ధర్మపురి కోటి లింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు ఎస్కే పాటిల్,నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు ఆర్ రాజు, నాగభూషణం, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీలు శివకుమార్ పాటిల్,పండరి, సంజీవరెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు నవీన్ కుమార్, లక్ష్మణ్, గురుదాస్,మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మక్సూద్ నరేష్,జీ విటల్, ఉప్పర విట్టల్, శ్రీనివాస్,రవి పాటిల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, చిమ్నపూర్ గ్రామ పెద్దలు, నాటక మండల సభ్యులు, పలువురు ప్రేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌కు గట్టు బ్లాక్ ఎంపిక

– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నడిగడ్డ, మార్చి 7 (జనం సాక్షి)
నీతి ఆయోగ్ నిర్వహించనున్న ప్రాంతీయ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్‌కు జోగులాంబ గద్వాల జిల్లా గట్టు బ్లాక్ ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్స్ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా ఎంపికైన వివిధ జిల్లాల్లో నిర్దేశిత అంశాల్లో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను గుర్తించి ఇతర ప్రాంతాల ప్రతినిధులతో వాటిని పంచుకునేందుకు ఈనెల తొమ్మిదిన విశాఖపట్నంలో నీతి ఆయోగ్ ఈ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం --3 పరిధిలో మొత్తం ఆరు రాష్ట్రాలు పాల్గొంటున్నాయని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జోగులాంబ గద్వాల, నిర్మల్ జిల్లాలు మాత్రమే ఎంపిక కావడం విశేష మన్నారు. ఇతర జిల్లాల నుంచి అనేక ప్రతిపాదనలు వచ్చిన ప్పటికీ గట్టు బ్లాక్‌లో విద్యా రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి సెమినార్లో తెలియజేసేందుకు గట్టు బ్లాక్ ఎంపిక కావడం జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్న ంలో జరిగే ఈ సెమినార్ లో గట్టు బ్లాక్ లో విద్యారంగంలో సాధించిన ప్రగతిపై ఇతర రాష్ట్రాలతో పంచుకునేందుకు అవకాశం కలిగిందని తెలిపారు. ఈ సెమినార్‌లో జోగులాంబ గద్వాల్ జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ గా తాను పాల్గొని గట్టు బ్లాక్‌లో విద్యా రంగంలో అమలు చేస్తున్న కార్యక్రమంపై ప్రెజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో వెనుకబడిన



గట్టు మండలంలో గతంలో విద్యా రంగంలో తక్కువ అక్షరాస్యత, సీడ్ పత్తి క్రాసింగ్ సమయంలో విద్యార్థుల సీజనల్ డ్రాపవుట్స్, పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత, తక్కువ ఫలితాలు వంటి సమస్యలు ప్రధానంగా ఉండేవని తెలిపారు. ఈ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి వ్యూహాత్మక చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. గట్టు బ్లాక్ లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి గత రెండు సంవత్సరాల్లో విద్యా వాలంటీర్ల నియామకం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, మాదిరి పరీక్షల నిర్వహణ, తదితర కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. పత్తికోత సమయంలో పిల్లలు పనికి వెళ్లకుండా గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో బాల కార్మిక వ్యవస్థ నిరోధక చర్యలు చేపటినట్లు వివరించారు. 9వ--12వ తరగతి విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్, ప్రేరణాత్మక కార్యక్రమాలు, డ్రాపవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలలకు తీసుకురా వడానికి గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కలిపించినట్లు తెలిపారు. భవిష్య భారత్, టీచ్ ఫర్ చేంజ్, ఎంవీ ఫౌండేషన్, తదితర స్వచ్ఛంద సేవ సంస్థల సహకా రంతో ఉదయం పోషకాహార కార్యక్రమాలు అమలు చేయడం వలన విద్యార్థుల హాజరు శాతం పెరిగింది అన్నారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచడమే కాక క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో వారిని పాలుపంచుకునేలా ప్రోత్సహి స్తున్నట్లు పేర్కొన్నారు. దాంతో పదవ తరగతి ఫలితాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. ఈ విజయానికి కారణం విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సమిష్టి కృషి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగంలో, నిర్దేశిత ఇతర అంశాల్లోనూ మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేందుకు జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి కట్టుగా పనిచేస్తాయని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# 9న హ్యాండ్ బాల్ సెలక్షన్

సంగారెడ్డి టౌన్ మార్చి 07 (జనం సాక్షి)
ఈనెల 9న సీనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్ సంగారెడ్డి పట్టణంలో నీ అంబేద్కర్ స్టేడియం తొమ్మిదవ తేదీన ఉదయం 10 గంటలకు ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఆసక్తి గల క్రీడాకారుడు ఎస్ ఎస్ సి మెమో బోనఫైడ్ ఆధార్ కార్డు క్రీడాకారులు రావాలని ఉమ్మడి మెదక్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కే .విజయ్ బాబు, తేజేందర్ సింగ్ లు శనివారం తెలిపారు హ్యాండ్ బాల్ పోటీలో సెలక్షన్ అయిన క్రీడాకారులు హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలు ఈనెల 13 నుండి 15 తేదీ వరకు జరిగే క్రీడలు పాల్గొంటారని అన్నారు. పూర్తి వివరాల కోసం 9849951217,9849578866 సంప్రదించాలని కోరారు.

# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

అందిస్తున్నదని తెలిపారు. ఈ టీకా తీసుకునేలా మహిళలు , మీడియా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎం.పి కోరారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్థానికంగా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా రుణాలు అందిస్తున్నదని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్య పదవులు చాలా వరకు మహిళల చేతుల్లోనే ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా న్యాయమూర్తి, జిల్లా సంక్షేమాధికారి వంటి కీలక పదవుల్లో మహిళలు ఉన్నారని, తాను కూడా మహబూబ్‌నగర్ ఎంపీగా మహిళేనని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు ధైర్యం , ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలు గుర్తించి తమ తమ రంగాల్లో రాణించాలని అన్నారు.

మహిళలందరికీ కలెక్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మహిళల్లో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని,మంచి పోషకాహారం తీసుకోవాలని,మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కుటుంబం ఉద్యోగ జీవితంలో ఒకరికి ఒకరు సహకరించుకుంటేనే మహిళలు విజయాన్ని సాధించగలరని అన్నారు. ప్రతి మహిళ తోటి మహిళకు సహకారం అందించాలని అన్నారు. డి.ఎం.హెచ్.ఓ డి.ఆర్.డి.ఏ, మహిళా , శిశు సంక్షేమ శాఖ అధికారులకు ఆమె సూచించారు. మహబూబ్‌నగర్ మేయర్ జి మమత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్.పి.వి టీకాను తీసుకొని గర్భాశయ క్యాన్సర్‌ను నివారించుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సృష్టికి మూలమని,మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు.

ఈ సందర్భంగా కళాజాత బృందం పాటలు పాడారు, చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు చేశారు, మహిళలు క్యాట్‌వాక్, క్విజ్ పోటీలు, బెలూన్ గేమ్స్ వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి డి.కె అరుణ జిల్లా కలెక్టర్‌తో కలిసి హెచ్.పి. వి టీకా కార్యక్రమానికి సంబంధించిన ఇంజెక్షన్‌ను ఆవిష్కరించడంతో పాటు అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు,వయో వృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ అధికారిణి జరీనా,డి. ఆర్ డి.ఓ నర్సింహులు,డి.ఎం.హెచ్.ఓ డా.కె.కృష్ణ,డి.ఎస్.ఓ.గంప శ్రీనివాస్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని డి.సునీత, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల,, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు,మహిళా శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓ లు,సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు.



## వార్డు మెంబర్ల శిక్షణ పూర్తి

అల్లాదుర్గం మార్చి 7 (జనంసాక్షి )
అల్లాదుర్గం మండలంలోని నూతనంగా ఎన్నికైన అన్ని గ్రామాల పంచాయతీల వార్డు మెంబర్ల రెండవ బ్యాచ్ శిక్షణ సంపూర్ణంగా పూర్తి చేసుకున్నట్లు ఎంపిడిఓ ,వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు .కార్యక్రమంలో సూపరిండెంట్ చంద్ర శేఖర్, ఎంపిఓ, లింగప్ప,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# నీటి కోసం తల్లడిల్లుతున్న మొర్గి గ్రామం...



నారాయణఖేడ్: ఫిబ్రవరి 07 (జనం సాక్షి) నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండలం మొర్గి గ్రామంలో పది రోజుల నుంచి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కారణంగా నీళ్లు రాకపోవడంతో గ్రామంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఒకే ఒక్క బోరు ఉండడంతో ఇంటికి ఒక్క బిందె నీళ్లు దొరకడం లేదని, రాత్రింబవళ్లు నీటి కోసం జాగారం చేస్తున్నామన్నారు. అసలే ఎండాకాలం పశువులకు సైతం నీళ్లు దొరకడం లేదన్నారు. ఒక్క బోరు సరిగా నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు మిషన్ భగీరథ ఏఈ తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు. గత నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినప్పటికీ కూడా వారిలో మార్పు రాలేదు. ఏఈ నిర్లక్ష్యం కారణంగా నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నమన్నారు. ఏఈ స్థానికంగా ఉండకపోవడంతో ఈ సమస్య తలెత్తుతుందని పలు గ్రామస్తులు కూడా పలు సందర్భాల్లో తెలిపారు. 10 రోజుల క్రితం కంకర మిషన్ కు క్రాప్ తీసుకొని వెళ్లారు. అప్పటినుంచి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అయి రోడ్డుపైనే నీరు ప్రవహిస్తుంది. నేటి కోసం తల్లడిల్లుతున్నమన్నారు. అసలే ఎండాకాలం కావడంతో నీరు లేకపోవడంతో ఒక్క యొక్క బోర్ తోనే సరిపెడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. మిషన్ భగీరథ నీరు పైనే ఆధారపడుతున్న మన్నారు. గ్రామంలో పక్కనే ఉన్న మోడల్ స్కూల్ కూడా నీళ్లు తాగడంతో పాటు, బట్టలు కడమో స్నానాలు కూడా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చుట్టుపక్కల ఒక వ్యవసాయ బోరు కూడా లేక నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదన్నారు .పైప్ లైన్ లీకేజీ కారణంగా వేల లీటర్ల నీరు వృధాగా పోతున్నట్లు గ్రామ సర్పంచుకు కూడా తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్లను మరమ్మతులు చేసి తక్షణమే గ్రామానికి నీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# హద్నూర్‌ను ప్రత్యేక మండలాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీకి వినతి



న్యాల్ కల్, మార్చ్ 07, (జనం సాక్షి) : రాష్ట్రంలోనే అతిపెద్ద మండలం న్యాల్ కల్. తాజాగా మండలంలో హద్నూర్ కేంద్రంగా మరో మండలాన్ని ఏర్పాటు చేయాలని పలువురు స్థానిక ఎంపీకి వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం మండలంలోని హద్నూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న 26వ ఉజ్జీవ కూటముల జాతరోత్సవాల్లో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కు హద్నూర్ గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రత్యేక మండలం ఏర్పాటుతో పాటు.. హద్నూర్ - రామతీర్థం, హద్నూర్ - హద్నూర్ తాండలకు చెందిన పంచాయతీ రాజ్ రోడ్ల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని, హద్నూర్ గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయాలని ఎంపీకి వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో విపక్ష పార్టీ శ్రేణులు రాజ్ కుమార్, షబ్బీర్, నరేష్, సంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర భవ్య మందిర నిర్మాణానికి భూమి పూజ..

నారాయణఖేడ్: ఫిబ్రవరి 07 (జనం సాక్షి)
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని పంచగామా కమాన్ సమీపం అనంత వెంచర్ నందు వేద పండితులు మాలమంచి మొహం చూసి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి కార్యక్రమంలో భవ్య శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర భవ్య మందిర నిర్మాణ భూమి పూజాపూర్వక శంకుస్థాపన భూదాన సంకల్ప విశేష పూజ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ ,నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మనూరు మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన దేవాలయం డోవూర్ శివారులోని లొంక హనుమాన్ మందిరంలో అతి మేల్ గ్రామానికి చెందిన కుర్మరాజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సంగ్రామ్ మహారాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కాంగ్రెస్ యువ





నాయకులు సాగర్ శెట్కర్, కౌన్సిలర్ లు వివేకానంద, విజయ బుజ్జి, ఎల్గోయి గ్రామ సర్పంచ్ శివాజీ, ఉప సర్పంచ్ అంజయ్య నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన సర్పంచ్



వెల్దండ మార్చి 07 ( జనంసాక్షి ) :
వెల్దండ మండల కేంద్రానికి మట్ట రామకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొట్ట భరత్ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అమీన్పూర్, మార్చి 7, (జనం సాక్షి)
నియోజకవర్గంలోని దేవాలయాల నిర్మాణాలకు, అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెంలో గల శ్రీ కాశీ విశ్వనాథ అభయాంజనేయ స్వామి దేవాలయం పదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం లో పాల్గొన్నారు. భవంతుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్నూర్‌లో పారిశుధ్యంపై దృష్టి



న్యాల్ కల్, మార్చ్ 07, (జనం సాక్షి) : రెండవ రోజు "ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా మండలంలోని అత్నూర్ గ్రామంలో శనివారం పారిశుధ్యం పై దృష్టి సారించారు. గ్రామ సర్పంచ్ అర్చన పాటిల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సరీన్ పర్యవేక్షణలో గ్రామానికి చెందిన పలువురు స్వచ్ఛంద ప్రతినిధులు, అధికార, విపక్ష పార్టీ శ్రేణులు మహిళలు, యువకులు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ, తదితర ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్త, చెదరాన్ని తొలగించారు. మరో వారం రోజుల పాటు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు గ్రామ సర్పంచ్ అర్చన పాటిల్ తెలిపారు. అందుకు గ్రామస్తులు, యువకులు, స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జానాబాయి, యాదవ పాటిల్, ఇస్మాయిల్ పాటిల్, అశోక్ రావ్ పాటిల్, సురేష్,రఫీయోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## కాగ్నిజెంట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన జెడ్పీహెచ్ఎస్ పెద్దమ్మగడ్డ విద్యార్థినులు



చేర్యాల (జనంసాక్షి )మార్చి 07: చేర్యాల మండల కేంద్ర జెడ్పీహెచ్ఎస్ పెద్దమ్మగడ్డ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థినులు పుట్ట ప్రణవి, సాజిదా ప్రముఖ ఐటి సంస్థ కాగ్నిజెంట్ నిర్వహించిన ధ్యేయ స్కాలర్‌షిప్, ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన విద్యార్థులకు వారి పట్టభద్రుల చదువు పూర్తయ్యే వరకు ఆన్‌లైన్ ద్వారా వివిధ రంగాలలో శిక్షణ, మార్గదర్శకత్వంతోపాటు, అవసరమైన విద్యా సహాయం కాగ్నిజెంట్ సంస్థ వారు అందించనున్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సురేష్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినులు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎంపిక కావడం గర్వకారణమని, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రణవి, సాజిదాను అభినందించారు.

## విద్యార్థులకు మార్గ నిర్దేశం ..

పాపన్నపేట, మార్చి 7 (జనంసాక్షి) :
ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చిన్నప్పటి నుండే అలవర్చుకోవాలని బసవ తారకం క్యాన్సర్ వైద్యశాల వైద్యులు ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. శనివారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విషయ నిపుణుల సంభాషణ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. మంచి అలవాట్లతో జీవన ప్రయాణం ఉండాలన్నారు. కెరీర్ గైడెన్స్ పై చార్టెడ్ అకౌంటెంట్ వంశీధర్ విద్యార్థులకు కోర్సుల ఎంపిక,వాటిలో రాణింపుకు నైపుణ్యాల గూర్చి వివరించారు. రోల్ మోడల్ గా విచ్చేసిన ప్రియాంక బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని,చదువుతోనే అన్ని సాధ్యమన్నారు. అనంతరం కెరీర్ గైడెన్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల




ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,ఉపాధ్యాయులు అంజాగౌడ్, మంగనర్సింలు, రమేష్,కృష్ణకాంత్,ఇందిరా,పద్మ,తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి



చేర్యాల (జనంసాక్షి) మార్చి 07 : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా చేర్యాల పట్టణ అధ్యక్షురాలు వంగ జయప్రద ఆధ్వర్యంలో శనివారం చేర్యాల టౌన్,మండలంలోని మహిళలందరికీ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, చేర్యాల కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి,ఎండి షరీఫా బేగం,సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, ముత్యాల తేజ, ఏఎంసి చైర్మన్ నల్లనాగుల శ్వేత,మాజీ కౌన్సిలర్ తుమ్మలపల్లి లీల, చేర్యాల మండల పార్టీ అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి, తోర్ల రాజేశ్వరి, చెరుకు సుమలత, మాజీ సర్పంచ్ సనాది సబిత, గుస్క వసంత, సందిటి లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, చిట్యాల సర్పంచ్ కృష్ణ లీల, ఐనాపూర్ సర్పంచ్ ఎరుపుల కళ్యాణి, పలువురు మహిళలు పాల్గొన్నారు.



## రాయికోడ్‌లో ఇఫ్తార్ విందులో నాయకులు

రాయికోడు, మార్చి 7, (జనం సాక్షి) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన రాయికోడు లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి ఆధ్వర్యంలో శనివారం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీలు మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, నాయకులు రాజు గౌడ్, డాక్టర్ వెంకటేశం సంగమేష్ పాటిల్, దుర్గేష్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో నేర్చుకున్న విషయాలు అమలు చేస్తాం

లింగారెడ్డిపేట సర్పంచ్‌కు ప్రశంసా పత్రం

తూప్రాన్ మార్చి 7 ( జనం సాక్షి)::
గ్రామపంచాయతీ అభివృద్ధికి శిక్షణలో నేర్చుకున్న విషయాలు అమలు చేస్తామని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు లింగారెడ్డిపేట సర్పంచ్ శివగోని పెంట గౌడ్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.మెదక్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) శనివారం వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు, లింగారెడ్డిపేట గ్రామ సర్పంచ్ శివగోని పెంట గౌడ్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివగోని పెంట గౌడ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ అభివృద్ధి, పాలనలో పారదర్శకత మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి శిక్షణలో నేర్చుకున్న



విషయాలను అమలు చేస్తామని చెప్పారు. పాల్గొన్న సర్పంచ్‌లు శిక్షణ నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి లింగారెడ్డిపేటకు చెందిన వెంకట్ చారి, సురేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఆకునూరు విద్యార్థులకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 33 సైకిళ్లు అందజేత

చేర్యాల (జనంసాక్షి) మార్చి 07 : చేర్యాల మండలము ఆకునూరు గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో రాంపూర్ ,కాషా గుడిసెలకు చెందిన నిరుపేద విద్యార్థులు 4 కిలోమీటర్ల దూరం నుండి నడుచుకుంటూ స్కూల్ కి వస్తుంటారు. ఈ విషయం తెలిసిన బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారు పేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు 33 సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారిని సన్మానించిన స్థానిక గ్రామ సర్పంచ్ కొమ్మురవి , రాంపురం సర్పంచ్ కొమురయ్య, కాశ గుడిసెల సర్పంచ్ ఆసియా బేగం, స్కూల్ హెడ్ మాస్టర్ వీరస్వామి, స్కూల్ స్టాఫ్ అందరూ కలసి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. బెస్ట్ రన్నర్(ఊఊఊ. దీవర్ తీబఅఅవతీ) సంస్థ యజమాన్యం శంకర్ ని సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 33 మంది మహిళా విద్యార్థులకు సైకిల్ బహుమతిగా ప్రధానం చేసినందుకు సర్పంచ్ కొమ్ము రవి వారి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత సహాయ సహకారాలు ఆకునూర్ స్కూల్ కి అందిస్తానని బెస్ట్ రన్నర్ సంస్థ అధినేత శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లవి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమిని బాలరాజ్,వార్డు మెంబర్ జూపల్లి కార్తీక్, పాల బాలరాజు,టివి. నారాయణ,ఎస్ కె.కమల్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.



# హస్త కళావస్తూ ప్రదర్శన క్రాఫ్ట్ మేళా

మల్దకల్ మార్చి 7 (జనంసాక్షి)విద్యార్థులలో దాగి హస్తకళ నైపుణ్యాలను వెలికితీయడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి హస్తకళ వస్తు ప్రదర్శనలు ఉపయోగపడతాయని, వేస్ట్ టు వెల్త్,ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని పాఠశాలప్రధానోపాధ్యాయులు వి నరేష్ అన్నారు. శనివారంఅమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నరేష్ అధ్యక్షతన,క్రాఫ్ట్ టీచర్ అరుణరాణి ఆధ్వర్యంలో 220 కళాఖండాలతో ఘనంగా క్రాఫ్ట్ మేళా నిర్వహించారు.ఈ మేళాలో విద్యార్థులు వృధా అయిన మెటీరియల్ ద్వారా, వినియోగించిన ప్లాస్టిక్ బాటిల్స్ ద్వారా, అట్టముక్కలతో ఫోటోఫ్రేమ్స్ తయారీ,హోమ్ డెకరేషన్స్, కొబ్బరి పీచుతో కళా ఖండాలు,రంగులతోరణాలు ఇలా 220 కళారూపాలకు తమ సృజనాత్మకతను జోడించి అందంగా తయారు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయ బృందం విష్ణు, సుమలత,అనిత ఋషిరాజు, సరిత,ధనుంజయ,రవి, అక్షితుడు,ఈరన్న,ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**- బిగ్ టీవీ మమత హాస్పిటల్ వారికి ధన్యవాదాలు - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి**





ఊర్కొండ మార్చి 07 , ( జనం సాక్షి )
బిగ్ టీవీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరారెడ్డి సహకారంతో మమత హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ నయన్ రాజ్ తో పాటు 20 మంది డాక్టర్లు వైద్య సిబ్బందిచే నిర్వహించబడిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయిందని గ్రామ ప్రజలే కాక పరిసర గ్రామ ప్రజలు 600 కు పైగా ఉచిత పరీక్షలు నిర్వహించారని, 150 మందికి ఆస్పత్రికి రిఫర్ చేశారని అక్కడ వారికి ఉచిత వైద్యంతోపాటు రవాణా సౌకర్యం భోజన వసతులు ఉంటాయని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరారెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని మాదారం గ్రామంలో మార్చి 7వ తేదీ శనివారం రోజు ఉదయం 8 గంటలనుండి మూడు గంటల వరకు గ్రామంలోని రామాలయం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ క్యాంపులో జెనరల్ మెడిసిన్ , మహిళావైద్యనిపుణులు, ఎముకల వైద్యం , గుండె వ్యాదినిపుణులు, శ్వాసకోశ వైద్యులు , నేత్రవైద్య నిపుణులు, న్యూరాలజి వైద్యం , ఈసీజీ , బీపీ షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో పెద్ద మొత్తంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడం పట్ల ప్రజలు క్యాంపు నిర్వహకులపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిక్కోడ్ర మల్లేష్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



మల్దకల్ మార్చి7 (జనంసాక్షి)మండల కేంద్రంలోని స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారంపదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సురేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు.పదవ తరగతి విద్యార్థులు కూడా తమ అనుభవాలను పంచుకొని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి,తల్లిదండ్రులకు,గ్రామానికి,ఉపాధ్యాయ ులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదవాలని కోరుతూ,వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్య ప్రదర్శనలు,గేయాలాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న సర్పంచ్

మల్దకల్,మార్చి 7 (జనంసాక్షి)మండల పరిధిలోనిపెద్దపల్లి గ్రామంలో శనివారం నర్సరీలో పెంచుతున్న మొక్కలనుగ్రామ సర్పంచ్ సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డిమాట్లాడుతూ కలుపు మొక్కలు రాకుండా చూడాలని,నీళ్ల సరిపడే విధంగా చూసుకోవాలని, గ్రామంలో ప్రతి ఇంటికి మొక్కలును అందచేస్తామని, పెద్దపల్లి గ్రామం పచ్చగా ఆహ్లాధకరంగా వాతావరణం లో ఉండాలని,పెద్దపల్లి గ్రామాన్ని మాడ్రన్ గ్రామంగా చేయడమే నా లక్ష్యం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి నర్సిములు,వార్డు సభ్యులుపరుశరాముడు,వెంకటేష్,గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు పంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కావేరి మినరల్ కూల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



మల్దకల్ మార్చి 7 (జనంసాక్షి)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటకుంట స్టేజి సమీపంలో శనివారం శేషంపల్లి గ్రామానికి చెందిన నర్సింహానాయుడు ఏర్పాటు చేసిన కావేరి మినరల్ కూల్ వాటర్ ప్లాంట్ ను మల్దకల్ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు పూజ కార్యక్రమాలు చేసి ప్రారంభించారు.వివిధ గ్రామాల ప్రజలకు అందుబాటులో మినరల్ వాటర్ ఉంటుందని సరసమైన ధరలకు పెళ్లిళ్లు, ఫంక్షన్లకు,దేవర్లకు కూల్ వాటర్ తో పాటు మినరల్ వాటర్ కూడా సరఫరా చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,నాయకులు తాటికుంట రామచంద్రారెడ్డి,ఆరిగిద్ద రాముడు,పద్మా రెడ్డి,వీరారెడ్డి, అమృత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బైకు జాగ్రత్తతో నడిపి ఇద్దరి వ్యక్తులకు స్వల్ప గాయాలు

శ్రీరంగాపూర్ మార్చి 7 జనం సాక్షి. : తిపాపల్లె గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఎండి షఫీ మరియు పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఇద్దరు కలిసి తేదీ 4 3 2026 రోజున తిపాయపల్లి నుంచి ఎంపీడీవో ఆఫీస్ పెబ్బేరుకు వెళ్తుండగా వెంకటాపూర్ గ్రామ శివారులో మధ్యాహ్నం అందాల 2.30నీ లకు సమయంలో వీరికి ఎదురుగా సుగూరుకు చెందిన రాజు అనే వ్యక్తి బైక్ మీద అతివేగం మరియు అజాగ్రత్తతో నడుపుకుంటూ వచ్చి వీరికి టక్కర ఇవ్వగా ఇద్దరికీ గాయాలైనవి వారు చికిత్స కోసం హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకుని శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫీల్డ్ అసిస్టెంట్ షఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ మన్యపు రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపడతామని తెలియజేశారు.

## రేవల్లి నూతన తాసిల్దారుగా సరస్వతి



రేవల్లి, మార్చి 08 (జనంసాక్షి)
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేవల్లి మండల నూతన తహసిల్దార్ గా ఎన్. సరస్వతిని నియమించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో సూపరిండెంట్ గా పని చేస్తున్న సరస్వతిని రేవల్లి మండలానికి బదిలీ చేశారు. రేవల్లి మండలంలో గతంలో విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మీదేవి వనపర్తి జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రేవల్లి మండల కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సరస్వతిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**జహీరాబాద్ కోర్టులో మహిళా దినోత్సవం**

జహీరాబాద్,మార్చ్ 07(జనం సాక్షి )పట్టణంలోని కోర్ట్ ఆవరణంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు .మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవితాదేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సిలు కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. న్యాయమూర్తులు మాట్లాడుతూ మహిళలను గౌరవిచడం మన సంప్రదాయమని గుర్తు చేశారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వం కూడా మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం ఇస్తుందని, వాటిని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సిబ్బందికి, మహిళా న్యాయ మూర్తులకు శాలువాలతో సత్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

**కలిసికట్టుగా చెత్త సమస్యను పరిష్కరించుకుందాం**
**– మాజీ ప్రజాప్రతినిధులను కలిసిన కాలనీలా అసోసియేషన్ అధ్యక్షులు**

అమీన్పూర్, మార్చి 7 (జనం సాక్షి)
ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి చెత్త సమస్యను పరిష్కరించుకుందామని అమీన్పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయా కాలనీల అసోసియేషన్ అధ్యక్షులతో కలిసి చెత్తడంపియాడును పరిశీలించారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి ని కలిసి సమస్యను వివరించారు. చెత్త డంప్ యార్డ్ కారణంగా స్థానిక కాలనీలో తీవ్రమైన దుర్వాసనలు వస్తున్నాయన్నారు. దాంతో ఆయా కాలనీలో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అందుకు పాండురంగారెడ్డి అమీన్పూర్ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడీ బిల్డర్స్ ప్రతినిధి రమేష్, టైలర్స్ కాలనీ ప్రతినిధి అరుణ్, నవ్య లేక్ వ్యూ కాలనీ నుండి విష్ణు తదితరులు ఉన్నారు.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించిన కమిషనర్**

అమరచింత జనం సాక్షి మార్చి 7 శనివారం మున్సిపాలిటీలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం మున్సిపల్ కమిషనర్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా అమరచింత ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణగా ఉండే విధంగా సెల్ ఫోన్ నుండి చాలామంది యువతులు ప్రేమ పేరుతో మోసపోతూ ఉంటారు అట్లా కాకుండా క్రమశిక్షణ పద్ధతిలో వాళ్లకు నేర్పించి మంచి మార్గంలో నేర్చుకొనుటకు కృషి చేయాలని తల్లిదండ్రులను ఆమె కోరారు. పురపాలిక సంఘం ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో దామోదర్ మాట్లాడుతూ. మహిళ మొట్టమొదటిసారిగా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి విద్యను బోధించి మహిళ కుటుంబంలో చదువుకుంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది. అని జ్యోతిరావు పూలే స్కూలు స్థాపించి ఆయన ఏర్పాటుచేసిన 150 స్కూళ్లను లో విద్య నేర్చుకున్న వారి దగ్గర 1890లో జ్యోతిరావు పూలే చనిపోయిన తర్వాత ఆయన ఏర్పాటు చేసిన స్కూళ్లలోనే 1891లో అంబేద్కర్ స్కూల్ లలో విద్య నేర్చుకొని అంబేద్కర్ స్వాతంత్రం కోసం పోరాడి స్వాతంత్ర సమరయోధుడు ఆయన చేసిన ఆరు పి హెచ్ డి లు 33 పేజీలు చదివి రాజ్యాంగ నిర్మాత గా ఆయన రాసిన పుస్తకాలు 2752 ఇండియన్ పార్లమెంట్ లైబ్రరీలో పెట్టియున్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కోసం ఎన్నో పోరాటాలు వల్లే 33% రిజర్వేషన్లు పొందుతున్నాం కాబట్టి రాబోయే తరాలకు ఆయన చేసినటువంటి సేవలు కొనియాడుతూ మహిళలు పురుషుల కంటే ప్రజాస్వామ్యంలో ఇండియన్ గవర్నమెంట్ లో రాష్ట్రపతి ముర్మ ఒక మహిళ ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నురు నజీబ్ మహిళా బ్యాంకు ఉద్యోగి ఎస్సై స్వాతి మున్సిపల్ చైర్మన్ జింక సువర్ణ రవి యాదవ్ వైస్ చైర్మన్ రాధా అరుణ్ కుమార్ మహిళా సంఘ సభ్యులు కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ జింక రవి యాదవ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






**ఘనంగా మున్సిపల్ కార్యాలయంలో**

మఖ్తల్ మార్చి 07 (జనంసాక్షి)
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మక్తల్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ను, కౌన్సిలర్లును, మహిళా కార్మికులను, మహిళా సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళ వార్డు మెంబర్లు స్థానిక సమస్యలను పరిష్కరించడంలో, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. స్వీపర్లు గా ఉన్న మహిళలు గ్రామ పరిశు భ్రతను కాపాడుతూ సమాజానికి ఎంతో ముఖ్యమైన విధులు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం రికార్డు రూమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, చైర్మన్, మేనేజర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చేయుట ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం**

నారాయణపేట మార్చి 7(జనం సాక్షి):
నారాయణపేట జిల్లా కేంద్రం లో శనివారం చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నారాయణపేట పట్టణంలోని మార్కండేయ మఠంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లూ అరుణ మనోహర్ గౌడ్, బండి రాజేశ్వరి, కౌన్సిలర్ డాక్టర్ గీతా విశ్వనాథ్ ,చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పరిగి ఈశ్వరమ్మ ,సి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు సాయి కుమారి ,కౌన్సిలర్ మహేష్ , కౌన్సిలర్ భరత్ , ఆర్ పి లను ఆశా వర్కర్లు ను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి విందు నిర్వహించారు. చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి మాధవ్ ఉపాధ్యక్షులు ఎం ప్రవీణ్ కుమార్ చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు మొహమ్మద్ సోఫి . మాజీ కౌన్సిలర్ రమేష్ శివ వెంకటేష్ గౌడ్ బసవరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# ఆర్టీఏ కార్యాలయంలో అలజడి

జనంసాక్షి వార్తతో జంకు మొదలు

**నంబర్స్, చాటింగులు డిలీట్.. • అంతా సర్దుకున్న సిబ్బంది • మీడియేటర్ ఫోన్ స్విచాఫ్**


జగదీశ వీరుడితో అతి వసూళ్ల పోర

**ఖమ్మం బ్యూరో (జనంసాక్షి) :** ఖమ్మం ఆర్టీఏ డిపార్ట్మెంట్ అలజడి మొదలైంది. జనం సాక్షి ప్రచురించిన కథనంతో శాఖాధికారులు షాక్కుగుర య్యారు. ఏజెంట్లు, కలెక్షన్ మీడియే టర్లతో సహా ఎక్కడిక్కడ అధికారులు సర్దుకున్నారు. శనివారం కోడింగ్‌ని నిలిపేసారు. కోడ్ లేకుండానే ఫైల్స్ ముందుకు కదిలాయి. అధికార యంత్రాంగం అంతా అలర్ట్ అయ్యింది. కలెక్షన్ ఏజెంట్లు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి, చాటింగ్లు , వాట్సప్ కాల్స్ డేటా మొత్తం డిలీట్ చేసుకున్నారు. ఇప్పటికే ఏసిబి అధికారులు ఖమ్మం ఆర్టీఏ కార్యాలయంపై నిఘా నేత్రాలు పెట్టినట్లు సమాచారం. ఆర్టీఏ 45 రోజుల పాటు ట్రైనింగ్‌కు వెళ్లడంతో ఆయన స్థానంలో అతని శిష్యుడికి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. వచ్చే అక్రమ వసూళ్లను తన మనిషి అయితే సరిగ్గా ముట్టజెబుతాడని ఆర్టీఏ భావించినట్లుగా తెలుస్తుంది. కొన్ని రోజుల పాటు వెంకట రమణని మౌనంగా ఉండాలని ఆదేశించినట్లుగా సమాచారం. ప్రస్తుతం ఆర్టీఏ కార్యాలయంలో చిన్న చిన్న పనుల నుంచి మొదలు అన్ని చక్క పెట్టి ఉన్నతాధికారుల విచారణలో అది దొర క్కుండా జాగ్రత్త తీసుకున్నట్లు తెలుస్తుంది. అవినీతి,అనధికారిక వసూళ్లు, దళారీ హస్తంపై ఫిర్యాదులు బయటికి ఎలా వెళ్లాయి అనే దానిపై పరస్పరం ఒకరినొకరు అనుమానించుకుంటున్నారు. ఓ యంవిఐ ఇచ్చిన సమాచారం మేరకు అంతర్గత విషయాలు బయటకు పొక్కినట్లు ఆరోపించుకుంటున్నారు. ప్రస్తుతం జూనియర్‌కి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడంతో వచ్చిన వారిని ఇంచార్జ్ వద్దకు వెళ్లి తేల్చుకోమని స్థానిక అధికారి చెబుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏజెంట్ల విషయంలో రెండు రోజుల పాటు జాగ్రత్త తీసుకుంటున్నారు. ఎవరు నోరు విప్ప వద్దని. కార్యాలయం లోపలికి రావొద్దని రెండు రోజులు అలర్ట్‌గా ఉండాలని స్ట్రిక్ట్‌గా ఆదేశాలు జారీచేసారు. దాంతో ఏజెంట్లు సైతం మౌనం వహిస్తున్నారు. ఏజెంట్లు సమావేశం నిర్వహించుకొని ఎవరో ఒకరితోనో వ్యవహారం నడిపించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొన్ని డాక్యుమెంట్స్ బయటికి వస్తున్నాయి. వాటిల్లో జరిగిన తప్పులు, చేసిన విధానం గురించి అంతర్గత చర్చ ఉంది. అది ఇప్పుడు జనం సాక్షి చేతికి అందే వరకు ఎప్పుడు ఎవరిపై ఆధారిత వార్త వస్తుందో అని భయాందోళనలో ఉన్నారు.



# డీసీసీబీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ప్రధాన కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు పురస్కరించుకొని మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకోలు నీరజ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల హక్కులు, విజయాలు, సమాజంలో వారి కీలక పాత్రను స్మరించుకోవడం ఎంతో అవసరం. స్త్రీ, పురుష సమానత్వం, మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ, ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అనే నినాదంతో మహిళలను గౌరవించాలని, వారి కలలను సాకారం చేసుకోవడానికి మద్దతుగా నిలవాలని,లింగ సమానత్వం, మహిళల హక్కులు, సామాజిక, ఆర్థిక రాజకీయ విజయాలను గుర్తించడం, మహిళలపై హింసను నిరసిస్తూ ఈ రోజును జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఈఓ ఎన్ వి ఆదిత్య గారు మాట్లాడుతూ బ్యాంకులో ఎక్కువ ఉద్యోగుల శాతం మహిళా ఉద్యోగులే ఉన్నారు వారి కృషి బ్యాంక్ పురోభివృద్ధికి ఎంతైనా అవసరం కాబట్టి బ్యాంక్ మహిళా ఉద్యోగులందరూ బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా ఉద్యోగుల లాంజ్‌ను మేయర్ నీరజతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ ఆకుల పద్మావతి, డీజీఎం ఉదయశ్రీ, డీజీఎం వేణుగోపాల్, డీజీఎం సర్వేశ్వరరావు, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హస్త కళావస్తూ ప్రదర్శన క్రాఫ్ట్ మేళా



**మల్దకల్ మార్చి 7 (జనంసాక్షి) :** విద్యార్థులలో దాగి హస్తకళ నైపుణ్యాలను వెలికితీయడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి హస్తకళ వస్తు ప్రదర్శనలు ఉపయోగపడతాయని, వేస్ట్ టు వెల్త్,ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నరేష్ అన్నారు. శనివారంఅమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నరేష్ అధ్యక్షతన,క్రాఫ్ట్ టీచర్ అరుణరాణి ఆధ్వర్యంలో 220 కళాఖండాలతో ఘనంగా క్రాఫ్ట్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో విద్యార్థులు వృధా అయిన మెటీరియల్ ద్వారా, వినియోగించిన ప్లాస్టిక్ బాటిల్స్ ద్వారా, అట్టముక్కలతో ఫోటోఫ్రేమ్స్ తయారీ,హోమ్ డెకరేషన్స్, కొబ్బరి పీచుతో కళా ఖండాలు,రంగులతోరణాలు ఇలా 220 కళారూపాలకు తమ సృజనాత్మకతను జోడించి అందంగా తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయ బృందం విష్ణు, సుమలత,అనిత ఋషిరాజు, సరిత,ధనుంజయ,రవి,అక్షితుడు,ఈరన్న,ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని ఒకరు మనస్తాపంతో మరొకరు మృతి

**రాజాపూర్, మార్చి 7(జనంసాక్షి) :** రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన చాకలి శ్రీశైలం TS06WTR5495 నంబర్ ద్విచక్ర వాహనం పై దర్పల్లి నుండి ఖానాపూర్ గ్రామానికి శుక్రవారం సాయంత్రం వస్తుండగా, మరికల్ గ్రామానికి చెందిన గుర్రం రాములు బోలేరో వాహనం TS31T7754తో తిరుమలాపూర్ శివారులో ద్విచక్ర వాహనాన్ని శుక్రవారం ఢీకొనగా , శ్రీశైలం తీవ్రంగా గాయపడగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడాని తండ్రి కృష్ణయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

**గొడవతో మనస్తాపానికి గురై ఆత్మహత్య :** మండల పరిధిలోని నర్సింగ్ తాండ కు చెందిన జటావత్ శ్రీను తాండాలో ఇంటి బత్రూం విషయంపై అదే తాండాకు చెందిన ముడావత్ రవీందర్ గొడవపడగా గురువారం తాండాలో పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా, రవీందర్ భార్యా అంజమ్మ, జటావత్ శ్రీను గొడవపడగా ఆమే అన్న మాటలకు మనస్తాపానికి గురై పొలం దగ్గర గుర్తుతెలియని పురుగులమందు తాగి ఆత్మహత్య కు ప్రయత్నించగా భార్యా అంజమ్మ గుర్తించి, మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుఝామున మృతి చెందాడని మృతుని భార్యా అంజమ్మ ఇచ్చిన పిర్యాదు తో కేసు నమోదు చేసినట్లు రాజాపూర్ ఎస్సై తెలిపాడు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మహబూబ్ నగర్ రూరల్ మార్చి 07(జనం సాక్షి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని తహసీల్దార్లు , ఇతర తహసీల్దార్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్బీ హరి ప్రియాను సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు పురుషుల సహకారం కూడా అవసరమని అన్నారు. మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు కల్పిస్తే వారు తమ తమ రంగాల్లో ఖచ్చితంగా రాణిస్తారని ఆమె పేర్కొన్నారు.

# ఆకాశమే హద్దుగా, విద్యాభివృద్ధికి విశేషంగా కృషి




**అయిజ (జనంసాక్షి) :** అలంపూర్ తాలూకా ఐజ పట్టణంలోని బ్రైట్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ పి.దివ్య జ్యోతి శాస్త్ర సాంకేతికశీగా విద్యారంగంలో మార్పులు తేవడానికి విశేషంగా కృషి చేస్తున్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా దివ్య జ్యోతి మాట్లాడుతూ, పది సంవత్సరాలు గా స్కూల్ కరెస్పాండెంట్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పల్లె ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు నామమాత్ర ఫీజుతో స్కూల్లో అవకాశాలు కల్పించగలిగామన్నారు. ఐఐటి బాంబే సోలార్ అంబాసిడర్ ప్రాజెక్టుకు బ్రైట్ స్టార్ స్కూల్ నుండి, విద్యార్థుల్ని తీసుకెళ్లడం, ఢిల్లీలో జరిగిన నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్కు 27 సంవత్సరాలుగా జోగులాంబ గద్వాల జిల్లా నుండి ఒకే ఒక్క స్కూల్ సాధించిన ఘనత ఒక మహిళగా విజయం సాధించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అభిరుచి కలిగించడం తదితరు అంశాల్లో తన మాతృమూర్తి జేపీ ఎస్తేర్ సహాయ సహకారాలతో, అనేక విజయాలు సాధించినట్లు దివ్య జ్యోతి తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులను అత్యుత్తమ స్థాయిలో స్పేస్ పంపించడం తన లక్ష్యంగా తెలిపారు. మొత్తం దేశంలో 100 స్కూళ్లలో జోగులాంబ గద్వాల నుంచి బ్రైట్ స్టార్ స్కూల్ ను నిలబెట్టిన ఘనత, ఒక మహిళగా దివ్య జ్యోతి కి చెందుతుంది. ఇవన్నీ సాధారణ మహిళ సాధించిన విజయాలు. మహిళ వంటింటికే పరిమితం కాదని అంతరిక్షానికి ప్రయాణం చేయడమే తన లక్ష్యంగా దివ్య జ్యోతి తెలిపారు. మహిళా మణులశీదరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నవ సమాజ నిర్మాణం మహిళలతోనే సాధ్యం










**అయిజ (జనంసాక్షి) :** అయిజ మున్సిపాలిటీలో మహిళ కౌన్సిలర్లుగా అత్యధికంగా విజయం సాధించారు. మహిళా దినోత్సవ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను, పదిమంది మహిళలు విజయం సాధించి తమ సత్తాను చాటారు. ముఖ్యంగా 10 మంది మహిళా కౌన్సిలర్ల శీదరూ, మొదటిసారి రాజకీయంగా అరంగేట్రం చేసి, ప్రజలకు సేవ చేయటంలో మేము సైతం అని ముందున్నారు. మహిళలందరూ వంటింటికే పరిమితం కాదని, సమాజాన్ని రూపుమాపాలని నవ సమాజ నిర్మాణానికి ఉత్సాహంతో తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. మహిళ దినోత్సవ సందర్భంగా మహిళా మణులందరికీ శుభాకాంక్షలు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత

**రేవల్లి, మార్చి 08 (జనంసాక్షి) :** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన రేవల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానిక హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాత బండరాయిపాకుల నుండి కొత్త బండరాయిపాకులకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను తేది: 07.03.2026 సాయంత్రం 05:30 నిమిషాలకు కొంకలపల్లి శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆపి అందుకు సంబందించిన అనుమతి పత్రాలు కోరగ అతడు ఎలాంటి అనుమతి పత్రాలు చూపించకపోవడంతో ట్రాక్టర్ డ్రైవర్ పూర్ణకంటి రాములు, బండరావిపాకుల గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు.



## మల్లేపల్లి క్రౌన్ బీర్ కంపెనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

**కొండాపూర్ (జనంసాక్షి) :** ప్రతి ఏడాది మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటాము సమాజంలో వారికి సమాన గౌరవం హక్కును దక్కాలని పోరాడేందుకు ఈరోజు వారికి ఒక వేదికగా నిలుస్తుంది,మండల పరిధిలోని మల్లేపల్లి క్రౌన్ బీర్ పరిశ్రమలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని. ప్లాంట్ మేనేజర్ రాజేష్, హెచ్ఆర్ మేనేజర్ వైకుంఠం,వారి కంపెనీ సిబ్బందితో కలిసి కంపెనీలో పనిచేసే మహిళలందరినీ ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేకమైన బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ వైకుంఠం, యూనియన్ జనరల్ సెక్రెటరీ పరమేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, మల్లేశం, కమిటీ మెంబర్స్ ఎర్రోళ్ల రవి నాయిని రమేష్,లక్ష్మణ్,బి.రమేష్, రామకృష్ణారెడ్డి,అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంకి, సీసీ రోడ్లకి భూమిపూజ



**బెజ్జంకి,మార్చ్07 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోనీ దాచారం గ్రామంలో శనివారం ప్రజల సౌకర్యం కోసం ఎస్టి కాలనీ రహదారి 20 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణం,చిన్నారుల అభివృద్ధి కోసం 8 లక్షల తో అంగన్వాడి కేంద్రం ఎంజీఎన్ఆర్జీఎస్ నిధుల ద్వారా నిర్మాణ పనులను ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ తో పాటు,గ్రామ సర్పంచ్ బైరా మనసా రాజేందర్ ప్రారంభించారు.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణం వల్ల గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎంతో ఉపయోగం కలగనుంది అనీ అన్నారు.అలాగే అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పోషకాహారం,ప్రాథమిక విద్య,ఆరోగ్య పరిరక్షణ వంటి సేవలు అందుబాటులోకి రానున్నాయి అనీ అన్నారు. సర్పంచ్ బైరా మానస మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కార్యక్రమాలు గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి,గ్రామ ఉప సర్పంచ్ దీటి బాలనర్స్,పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ తిరుపతి రెడ్డి,కార్యదర్శి సురేష్,గ్రామ వార్డు మెంబర్స్ బొర్ర మహేష్,నేతి మహేష్,అమరగొండ రాజు,దయ్యాల శ్రావణి నరేష్,బొడిగే సోని,కనగండ్ల కవిత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూ సేకరణను మరింతగా వేగవంతం చేయండి

### నిమ్జ్ రాకతో అంచనాలకు మించి అభివృద్ధి
### నిమ్జ్ ఆధీనంలోని భూముల్లో హద్దుల ఏర్పాట్లు
### భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటాం
### జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, విశాలాక్షి



**న్యాల్‌కల్, మార్చ్ 07, (జనం సాక్షి) :** జాతీయ పెట్టుబడులు ఉత్పాదక మండలి (నిమ్జ్ ) ప్రాజెక్టు ఏర్పాటుతో ప్రాంతం అంచనాలకు మించి అభివృద్ధి జరగనుందని, అర్హత కలిగిన స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిమ్జ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసిందని, ప్రాజెక్టు ఏర్పాటుకు భూ నిర్వాసితులు అన్ని విధాల సహకరించాలని, అందుకు భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటామని, స్థానిక అధికార యంత్రాంగం భూ సేకరణను



మరింతగా వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లు మాధురి (రెవెన్యూ), విశాలాక్షి (నిమ్జ్ ) లు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు కోసం ఈ పాటికే ప్రాజెక్టు ఆధీనంలో ఉన్న పలు భూముల్లో సర్వే చేపట్టి హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. శనివారం న్యాల్ కల్ మండలంలోని రుక్మాపూర్ తండాలో భూ నిర్వాసితులతో చర్చించారు. ముంగి తండాలో 17, రుక్మాపూర్ తండాలో 10 చొప్పున హద్దురాళ్ళను ఏర్పాటు చేశారు. జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ, నిమ్జ్ అధికారుల బృందం భూ నిర్వాసితులతో సామరస్యంగా చర్చించి భూ సేకరణ, సర్వే, హద్దురాళ్ల ఏర్పాటు పనులను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్లు ఆదేశించారు. ఏ ఒక్క భూ నిర్వాసితుడు నష్టపోకుండా అన్ని విధాల ఆదుకుంటామని పేర్కొన్నారు. జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, స్థానిక తహసిల్దార్ ప్రభువులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కే. భాస్కర్ రెడ్డి, తదితరుల పర్యవేక్షణలో సర్వే చేపట్టి హద్దురాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు పర్యవేక్షణలో భారీ పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.

**బలవంతంగా భూ సేకరణ సరికాదు :**
**రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ సురేష్, భూ నిర్వాసితులు**

శతాబ్దాల కాలంగా జీవనం సాగిస్తున్న కుటుంబాలు భూ సేకరణతో రోడ్డున పడే ఆస్కారం అధికంగా ఉందని, బలవంతంగా రైతుల నుండి భూములను లాక్కోవడం ఎంత మాత్రం సరికాదని, భూ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకోవాలని రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ సురేష్, పలువురు భూనిర్వాసితులు అధికారుల ముందు మొరపెట్టుకున్నారు. సర్వే చేపట్టి హద్దురాలను ఏర్పాటు చేసేందుకు వచ్చిన జిల్లా, డివిజన్, మండల రెవెన్యూ అధికారులకు పలువురు భూ నిర్వాసితులు తమ గోడును విన్నవించారు. రుక్మాపూర్ తండాలో ఇండ్ల నిర్మాణల కోసం ప్రత్యేకంగా 15 ఎకరాలను కేటాయించాలని, పునరావాసం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి, భూములు కోల్పోయిన బాధితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు సరైన న్యాయం దక్కకపోతే కోర్టుకు వెళ్లి న్యాయం కోసం పోరాటం సాగిస్తామని భూ నిర్వాసితులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, భూ నిర్వాసితులు హాజరయ్యారు.

## ప్రోటోకాల్‌కు ఎంపీ అవసరం లేదు.. కానీ ఆయన నిధులు మాత్రం అవసరమా..?



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 7 ( జనం సాక్షి):** అబద్ధాలు,మోసాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, అభివృద్ధిని పూర్తిగా విస్మరించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు ఆరోపించారు.. శనివారం ఆయన విలేకరితో మాట్లాడుతూ రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఇప్పుడు ప్రజా పాలన ప్రగతి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ముందుకు రావడం సిగ్గుచేటు అన్నారు. అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చాలా చోట్ల ప్రోటోకాల్ పాటించకపోవడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ఆర్. వెంకటాపూర్ గ్రామంలో నెలకి ఎమ్మెల్యే రోహిత్ రావు అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన సమయంలో ఎంపీని ఆహ్వానించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో కేంద్ర ప్రభుత్వశీ మంజూరు చేసిన నిధులతో అంగన్వాడి కేంద్ర శంకుస్థాపన పనులు ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర నిధులతో ప్రారంభమయ్యే ఏ ఒక్క పనిలో కూడా ప్రోటోకాల్ పాటించకపోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కల్పించుకొని ప్రోటోకాల్ తప్పిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం నుండి వచ్చే నిధులు వాడుకొని, కానీ నిధులు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్ పార్టీ మానుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గంతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలో కేంద్రం నుండి వచ్చిన నిధులకు సంబంధించి తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని అన్నారు. సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం జరుగుతుందని ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలని అన్నారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



**నర్సాపూర్ (జనంసాక్షి) :** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో నూతనంగా మంజూరైన మహిళా సంఘం భవన నిర్మాణానికి శనివారం గ్రామ సర్పంచ్ నిరుడి తుల్చమ్మ బిక్షపతి చేతులమీదుగా భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ మల్లేశం, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ఆంజనేయులు ,ప్రవీణ్ ,భూమయ్య, వరమ్మ ,కార్యదర్శి శ్రీనివాస్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.